# పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలి ; జిల్లా కలెక్టర్ ఎ.సిరి

**- పౌష్టికాహారాన్ని పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవు**
**- పదిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి**

**దేవనకొండ, నవంబరు18, ప్రభాతవార్త;**

అంగన్‌వాడీ కేం ద్రాల ద్వారా సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించాలని, ఎవరైనా పౌష్టికాహారాన్ని పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎ.సిరి హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం దేవనకొండలోని అంగన్‌వాడీ కేంద్రం నంబరు 6ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ ఏమి తిన్నారని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తూ చాలా శుభ్రంగా నిర్వహిస్తున్నారని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఇదేవిధంగా ఉండాలని అంగన్‌వాడీ సిబ్బందిని



ఆదేశించారు. కిచెన్ గదిని పరిశీలించి, కోడి గుడ్లు స్టాకు వచ్చినప్పుడు వాటిని చెక్ చేసుకుని తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రతిరోజూ పిల్లలకు పాలు ఇస్తున్నారా అని కలెక్టర్ అంగన్‌వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

**- పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి**

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సరి విద్యార్థులకు సూచించారు. దేవనకొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు తెలియజేశారు. మధ్యాహ్న భోజనం రుచిగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. భోజనంలో నాణ్యత పాటించాలని ఆదేశించారు. మరలా మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని అక్కడున్న హెచ్ఎం, సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతి, డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్, ఎంఈఓ తిమ్మారెడ్డి, విజయనిర్మలదేవి, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం నజీర్‌మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిలో పెట్టుబడుల దిశగా మార్చే వేదిక విశాఖ



**నంద్యాల, నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:**

అంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులహాబ్‌గా మార్చేందుకు సియం చంద్రబాబునాయుడు, మంత్రతి లోకేష్ ఎంతో వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారని అందుకు నిదర్శణము సిఐఐ బాగస్వామ్య సదస్సు నిలిచిందని రాష్ట్ర న్యాయ,ముస్లీం మైనార్టి శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. ఈసందర్బముగాసోమవారము స్థానిక తెలుగు దేశం పార్టి కార్యాలయంలో మంత్రి ఎంయల్‌ఏ జయసూర్య కలిసి విలేకర్లతో మాట్లాడుతూ సిఐఐ బాగస్వామ్య సదస్సు ద్వారా పెట్టు బడుల యుగానికి పునాది పడటము మాత్రమే కాకుండా అంధ్రప్రదేశ్ గ్లోబల్ దృష్టిని మళ్లి కేంద్రీకరించిందన్నారు. పెట్టుబడులకు ఏపి గమ్యాస్థానముగా నిలబడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారని రాయలసీమ, కోస్తాంధ్ర , ఉత్తరాంధ్రా మూడు ప్రాంతాలకు సమానముగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గ్రేడ్‌చేశారని ప్రతి రాష్ట్రంలో ఈజ్ అప్ డూయింగ్ బిజినేష్‌ను అనుసరిస్తుండటముతో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూకట్టాయన్నారు. ప్రతి రంగానికి స్పష్టమైన పాలసీలు రూపకల్పన చేసి సింగిల్ విండో సిస్టమ్ ద్వారా పెట్టుబడులకు అన్ని అనుమతులువేగంగా ఇవ్వడము వంటివి పరిశ్రమలు అకర్షణకు ప్రదాన కారణమన్నారు. రెండు రోజుల్లో బారీ ఎత్తుర ఒప్పందాలు కుదు ర్చుకొని పెట్టుబడుల వర్షము కురిపించడము చంద్రబాబు,లోకేష్ గారాకి పెట్టుబడుల పట్ల ఉన్న స్పష్టమైన విజన్‌ను చూపిందని మొత్తం 613 ఒప్పందాల ద్వారా రూ 1,32,5716 కోట్ల పెట్టుబడులు 1613188ఉద్యోగాలు రావడము రాష్ట్రం అబివృద్ధి పట్ల పెట్టుబడిదారుల..

• వివరాలు 2లో

# తప్పించి.. తప్పుచేశారా..!?



**కర్నూలు జిల్లా రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు మొదలయ్యాయి. మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుకను ఎమ్మిగనూరు ఇన్‌ఛార్జ్ పదవి నుంచి తప్పించి, కర్నూలు పార్లమెంట్ ఇన్‌ఛార్జ్‌గా నియమించడం వైసీపీ పెద్ద తప్పు చేశారా..? అన్న విశ్లేషణలు విస్తృతంగా వినిపిస్తున్నాయి.ఈ నిర్ణయం పార్టీ అంతర్గత సమీకరణాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.**



- **సామాజిక వర్గానికి బలమైన.. నాయకురాలు బుట్టానే..!**
- **ఆశలపై నీళ్లు చల్లిన అధిష్టానం**
- **రాజీవ్ రెడ్డికి ఇంచార్జీ..**
- **రేణుక అనుచరుల్లో అసంతృప్తి**
- **రాబోయే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగే ప్రమాదం**
- **గెలుపు సాధ్యమేనా..?**

**కర్నూలు నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి :**

2014లో వైసీపీ నుంచి కర్నూలు పార్లమెంట్ సభ్యురాలిగా గెలిచిన బుట్టా రేణుక, అప్పట్లో పార్టీ అధికారంలోకి రాకపోవడంతో టీడీపీలో చేరినా అక్కడ ఆశించిన గుర్తింపు రాలేదు. తిరిగి వైసీపీలోకి వచ్చిన ఆమెకు జగన్ విశ్వాసం చూపిస్తూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మిగనూరు నుంచి టికెట్ ఇచ్చారు. అయితే కూటమి గాలి ప్రభావంతో ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ ఆమె స్థానికంగా బలమైన సామాజిక వర్గానికి చెందిన నాయకురాలు. ఎమ్మిగనూరు, కర్నూలు ప్రాంతాల్లో ఆ వర్గానికి గణనీయమైన ఓటు బ్యాంకు ఉంది. ఇలాంటి పరిస్థితుల్లోనే ఆమెను ఒక్కసారిగా ఎమ్మిగనూరు నుంచి తొలగించి కర్నూలు పార్లమెంట్ ఇన్‌ఛార్జ్‌గా మార్చేయడం పార్టీకి రివర్స్ దెబ్బ అవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రేణుక ఇప్పటికే ఎమ్మిగనూరులో కార్యాలయం ఏర్పాటు చేసి, క్రమం తప్పకుండా పార్టీ క్యాడర్‌తో సంబంధాలు కొనసాగిస్తూ వచ్చే 2029 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవాలనే వ్యూహం వేసుకున్నారు. అలాంటి సమయంలో ఇన్‌ఛార్జ్ బాధ్యతలు తీసేయడం ఆమెను తీవ్రంగా నిరాశకు గురి చేసింది. ఎమ్మిగనూరులో మాజీ ఎమ్మెల్యే చెన్న కేశవరెడ్డి వర్గం, బుట్టా రేణుక వర్గం మధ్య ఉన్న విభేదాలు ఈ మార్పుకు కారణమన్నా, పార్టీ సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకోలేదన్నవిమర్శలు వినిపిస్తున్నాయి. చెన్న కేశవరెడ్డి మనవడు రాజీవ్ రెడ్డిని ఎమ్మిగనూరు ఇన్‌ఛార్జ్‌గా నియమించడం కూడా రేణుక అనుచరుల్లో అసంతృప్తిని పెంచింది. వైసీపీ "రెండు వర్గాలను చెరోచోటికి పంపితే సర్దిపోతుంది" అని భావించినా, బీసీ వర్గం ఆగ్రహంతో రాబోయే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం బుట్టా రేణుక సైలెంట్‌గా ఉన్నప్పటికీ, ఎన్నికల సమయం దగ్గరపడే కొద్దీ ఆమె తదుపరి అడుగు ఏంటన్నది హాట్ టాపిక్‌గా మారింది. ఆమె మళ్లీ కొత్త నిర్ణయం తీసుకుంటే, కర్నూలు రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోవచ్చని అంటున్నారు. ఎర్రకోట కుటుంబానికి కొంత మంది కుట్ర దారులు బుట్టా రేణుక దగ్గర పని చేసిన వ్యక్తులు మనకు అవసరమా..? అంటూ వారి మధ్య చిచ్చు పెట్టి ఎర్రకోట కుటుంబం చెంతకు రాకుండా అడ్డుపడుతున్నారనే విమర్శలున్నాయి. గతంలో ఎర్రకోట కుటుంబం వెన్నంటే ఉండి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులే పార్టీకి దూరంగా ఉన్నట్లు సమాచారం. గతంలో కూడ ఈ నాయకులకు ఎర్రకోట కుటుంబానికి మధ్య



చిచ్చు పెట్టి వారిని పార్టీకి దూరం చేయడం జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి. మొత్తానికి, వైసీపీ నాయకత్వం చేసిన ఈ అనాలోచిత నిర్ణయం ఎమ్మిగనూరులో రాజకీయ సమీకరణాలను తలకిందులు చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

## ఆరోగ్యకరమైన.. జీవనశైలి అవసరం

**: రాష్ట్ర మంత్రి టీజీ భరత్**

**కర్నూల్ హాస్పిటల్ నవంబర్ 18 ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని సంకల్ బాగ్ లోని విశ్వక్ గార్డెన్స్ లో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుజరాత్ కమ్యూనిటీ వారు బాల దంత సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి రోజు ఉదయం, రాత్రి దంతాలను శుభ్రం చేసుకోవడం ఎంతో అవసరం అన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. వీటి ద్వారా మంచి విషయాలు అందరికీ తెలుస్తాయని ఆయన చెప్పారు. తనకు వీలు కుదిరినప్పుడల్లా ఇలాంటి అవగాహన కార్యక్రమాలలో పాల్గొంటానని ఆయన తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలిలో వ్యాయామానికి కూడా చాలా ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి రోజు వ్యాయామం చేయడం, క్రీడల్లో పాల్గొనడం చిన్నప్పటి నుంచే అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి శ్రీకాంత్, నభూ షా, డాక్టర్ శ్వేత, డాక్టర్ సునీత, డాక్టర్ దివ్య, రజిత, విభ, సేజన్, ఫర్హానా, తదితరులు పాల్గొన్నారు.



## మామను పొట్టన పెట్టుకున్న.. కసాయి అల్లుడు..

**- మద్యం మత్తులో మామను హత్య చేసిన అల్లుడు..**

**దుద్ది(కోసిగి), నవంబరు 18, ప్రభాతవార్త :**



మద్యంకు అలవాటు పడ్డ అల్లుడు మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి సొంత మామనే కడతేర్చిన సంఘటన కోసిగి మండలంలోని దుద్ది గ్రామంలో చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కోసిగి మండలం దుద్ది గ్రామానికి చెందిన గోవిందయ్య(45), తిప్పమ్మలకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు..వీరిలో పెద్ద కుమార్తె అయిన వీరేశమ్మను ఇదే మండలం చిన్నభూంపల్లిగ్రామానికి చెందిన కొలిమి నరసింహులుకు ఇచ్చి వివాహం చేసారు..కాగా నరసింహులు మద్యం తాగడానికి అలవాటు పడ్డాడు..ఈ సమయంలో మద్యం సేవించినప్పుడు విచక్షణ కోల్పోయి దురుసుగా ప్రవర్తించేవాడు.. ఈ నేపథ్యంలో ఈ నెల 15వ తేది మృతుడు గోవిందయ్య తన కుటుంబంతో పాటు అల్లుడు నరసింహులును తీసుకుని కొల్మాన్‌పేట గ్రామంలో జరుగుతున్న తనసమీప బంధువుల వివాహానికి వెళ్లారు..ఆ మరుసటి రోజు అనగా 16వ తేదిన గోవిందయ్య ఒక్కడే దుద్ది గ్రామానికి తిరిగి వచ్చాడు.. ఆ తరువాత 17వ తేది సాయంత్రం నరసింహులు కూడా దుద్ది గ్రామానికి వచ్చాడు..ఇంట్లో ఎవ్వరు లేకపోవడంతోమామ అల్లుళ్లలు కలసి మద్యం సేవించారు..తన భార్య వద్దకు వెళ్తున్నానని నరసింహులు చెప్పగా ఇందుకు గోవిందయ్య కోపంప్రదర్శిస్తూ నీ భార్య వద్దకు పోతావో లేక వేరే వారి వద్దకు వెళ్లి పండుకుంటావో నీకు నా కూతురుని ఇచ్చినప్పటి నుండి..

2లో

## వ్యాధులు నివారించేందుకు రైతులకు అవగాహన కల్పించాలి

**ఆదోని నవంబర్ 18 ప్రభాతవార్త :**

మిరప పంటకు కాయ కుళ్లు, కాయ మచ్చ వంటి వ్యాధులు నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రైతులకు సూచించారు.. ఆదోని మండలం మదిరె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మిరప పంట సాగును, ఎన్డిబిఎల్ జిన్నింగ్ ప్రెస్సింగ్, దాదా పీర్ మిల్ యూనిట్ లలో పత్తి కొనుగోలు ప్రక్రియను, అన్న క్యాంటీన్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. తొలుత మిరప పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడి, వారి సమస్యలు, పంట పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు..మిరప పంట సాగుకు ఎకరాకు ఎంత పెట్టుబడి వస్తుంది? విత్తనాలు ఎక్కడ నుండి కొనుగోలు చేస్తున్నారు? అనే విషయాలను కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు.. 60 శాతం పైగా మిరప



పంటకు కాయ కుళ్ళు, కాయ మచ్చ వచ్చిందని రైతులు కలెక్టర్ కి చూపించారు... మిరప పంటకు కాయ కుళ్లు, కాయ మచ్చ వంటి వ్యాధులు నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు... వ్యవసాయ అధికారులు రైతు సోదరులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, సమయానుకూలమైన సూచనలు, సాంకేతిక మార్గదర్శకాలు అందించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.. పత్తి రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తాం పత్తి రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. పత్తికి మంచి ధర వచ్చేందుకు వీలుగా రైతులు పత్తిని బాగా ఆరబెట్టుకొని తేమ శాతం లేకుండా తీసుకొని వచ్చే విధంగా చూసుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు.. తేమ శాతం 14 ఉన్నా కూడా రైతుల నుండి పత్తిని కొనుగోలు చేసే విధంగా చూడాలని కలెక్టర్ సిసిఐ అధికారులకు సూచించారు.. తేమశాతం కొంచెం ఎక్కువ ఉన్నప్పటికీ రైతులను వెనక్కు పంపకుండా, రైతులు నష్టపోకుండా కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కలెక్టర్ సిసిఐ అధికారులను కోరారు..

• వివరాలు 2లో

## వైకుంఠం శ్రీరాములు సేవలు.. చిరస్థాయిగా మిగిలాయి

**: 18 సంవత్సరాల తర్వాత ఉరుకులేస్తున్న ఉత్సాహం**
**: ఆలూరు రాజకీయాలు కనుసైగల్లో గెలుపోటములు**
**: టిడిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తాం టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి**

4లో



**చిప్పగిరి, నవంబర్,18, ప్రభాతవార్త :**

దివంగత తెలుగుదేశం ఆలూరు నియోజకవర్గం నేత, శ్రీస్తు శేషులు మాజీ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ దంపతులు వైకుంఠం శ్రీరాములు శకుంతలమ్మ 19వ వర్ధంతి మండల కేంద్రమైన చిప్పగిరిలో కనివిని ఎరగని రీతిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఆలూరు నియోజకవర్గం లోని ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు

## నా కొడుకు చేతిలో.. మోసపోయాను

**: అధికారులు న్యాయం చేయండి..తల్లి ఆవేదన..!?**
**: సీనియర్ సిటిజన్ యాక్ట్‌కు అధికారులతుట్లు**

**ఆత్మకూరు నవంబర్ 18ప్రభాతవార్త :**



కూటమిపాలనలో అవినీతి చేసే అధికారులకు పెద్దపీట వేసిందని నిరుపేద కుటుంబాలకు అన్యాయం చేసే అధికారుల తీరు మారడం లేదు కాసులు ఇస్తే.. ఏ ఫైలైన వెంటనే పని చేస్తున్న అధికారులు నిరుపేద కుటుంబాలకు చెందిన భూ సమస్యపై సీనియర్ సిటిజన్ యాక్టు చట్టానికి తూట్లు పొడుస్తూ కన్న కొడుకే కన్నతల్లిని మోసం చేసి భూమిని కాజేయాలని చూసిన నా కొడుకుపై అక్రమ రిజిస్టర్లు ఎందుకు రద్దు చేయకూడదు అని ఆ తల్లి బాగోగులు చూసుకోకుండా కేవలం ఆస్తికోసం కక్కుర్తి పడి ముగ్గురు కొడుకులకు సరి సమానంగా రావాల్సిన భూ సమస్యపై ఇదివరకే నంద్యాల జిల్లా అధికారుల వరకు వెళ్ళింది అయితే ఫిర్యాదుదారులను రానీయద్దని ఒకవైపు అధికారులు చెబుతున్న వారి మాటలు పెడచెవిన పెట్టి కొందరు అధికారులు చేస్తున్న అవినీతి అక్రమాలపై శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని శ్రీపతిరావుపేట గ్రామానికి చెందిన శివమ్మ అనేవృద్ధురాలు కన్న కొడుకు చేతిలో మోసపోయానని నా పేరు మీద ఉన్న 2: ఎకరాల భూమిని నాకు మాయమాటలు చెప్పి తన మీద రిజిస్టర్ చేయించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ..

2లో

# మల్లన్న.. ఈ మూకుమ్మడి దగా చూడన్న..!?

## : నాసిరకం కొబ్బరికాయ ఏమిటి స్వామి...?

**మల్లన్న ఈ మూకుమ్మడి దగా చూడన్న... అడుగడుగునా అక్రమాలేనా స్వామి..? ఇదే ఏమి చోద్యం స్వామి..? నీ చెంతకు చేరే భక్తులకు నిలువు దోపిడేనా స్వామి..? రెప్పవాలిస్తే స్వామి దగా.. దగా.. అంటూ భక్తులు సొమ్మసిల్లిపోతున్నారు స్వామి. మల్లన్న నీ చెంత ఈ ముప్పేట దగా చూడు మల్లన్న అని భక్తులు వేడుకుంటున్నారు.భక్తుడు నీ దర్శనభాగ్యం కొరకు చేరుకుంటే అడుగు పెట్టిన కాడినుండి క్షేత్రంలో అన్ని వ్యాపార దుఖాణాల నుండి గుండు కొట్టించుకునే పరిస్థితి దాపురించింది.ఎ వస్తువు కొందామన్నా ధరల అకాశాన్ని అంటుతున్నాయి. క్షేత్రంలో ధరల నియంత్రన అన్నమాటే మచ్చుకైనా కానారావడం లేదు.అధికార యంత్రాంగం తానా అంటే తందనా అన్నట్లుగానే వ్యాపార దుఖాణాదారులకు వంతు పలుకుతున్నట్లు భక్తులు వాపోతున్నారు. నెల సరి తాయిళాలు..? అందుతాయే ఏమో మరి..? అ మల్లన్న స్వామినే నిగ్గు తెల్చాలి.**



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు18,ప్రభాతవార్త :**

నీ దర్శన భాగ్యం కొరకు అలయప్రవేశం చేసేటప్పుడు కొబ్బరికాయ కొట్టి మ్రొకు ౖలు తీర్చుకోవడం అనవాయితీ.మా స్వామికి నేను కొబ్బరికాయ కోట్టి నా సాదక బాదలు చెప్పుకున్నాని భక్తుడి నమ్మకం, విశ్వాసం.అయితే ఇక్కడే ఉంది స్వామి...కొబ్బరికాయ కూడా నాసిరకం భక్తుడికి అంటగడుతూ భక్తుడిని మనోవేదనకు గురిచేస్తున్నారు స్వామి.ఇందులోనే ముకుమ్మడి మతలబు జరుగుతుందటున్నారు కొందరు వ్యాపారస్థులు,ఉద్యోగులు.నాసిరకం కొబ్బరికాయ గుత్తేదారుడు సరఫరా చేస్తుంటే



సంబందింత విభాగం అధికార యంత్రాంగం మిన్నకుండిపోవడంలో అంతర్యం ఏమిటి...? గుత్తేదారుడు ఏమైన వాటాలు చేరవేస్తాడా...? అన్న విమర్శలు భక్తుల నుండి వినబడుచున్నాయి. కాదు.. అంత సవ్యంగా కొబ్బరికాయ సైజు ఉంటే ఈ నాసిరకం కాయ ఎందుకు సరఫరా జరుగుతున్నట్లు..? ఒక సారి అంటే పోని పదే పదే వస్తుంటే ఏమని అర్థం చేసుకోవాలి.భక్తుడికి నాసిరకం కాయ అంటగట్టి లోగుట్టు వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు ఉద్యోగుల్లో గుసగుసలు వినబడు చున్నాయి.ఈ నాసిరకం కాయను అయ్యవార్లు కొట్టాలన్నా అవస్థలు తప్పట్లేదు అన్నట్లుగా భాదను వ్యక్తం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.రోజు రోజుకు శ్రీశైల మల్లన్న వైభవం నలుదిశల వ్యాపిస్తూ భక్తుల సంఖ్యా రెట్టింపు అవుతుంటే మరింత సౌలభ్యంను కల్పించాల్సిన యంత్రాంగం స్వామి కార్యం మాటున స్వకార్యం చూసుకోవడం భక్తుడు ఇబ్బందులకు గురిఅవుతున్నాడు.కొబ్బరికాయ విక్రయం గురించి భకు_డిని కదిలిస్తే వర్ణనాతీతం.ఏది ఏమైన అదికార యంత్రాంగం భక్తుడి మనస్సు నోపి ్ఎంచకుండా నాసిరకంను దూరపరచి ధరకు తగ్గట్లుగా కొబ్బరికాయను అందజేసి,క్షేత్రంలో కూడా వ్యాపార దుఖాణాల వద్ద ధరల మంటలను అదుపుచేసే చర యలు క్షేత్రపాలనాధికారి పర్యవేక్షిస్తే బాగుంటుందని భక్తులు కొరుతున్నారు.

## లారీ బీభత్సం.. ముగ్గురు మృతి

**కర్నూల్ హాస్పిటల్ నవంబర్ 18 ప్రభాతవార్త :**

రోడ్డు దాటుతున్న నలుగురు వ్యక్తులపై లారీ దూసుకెళ్లింది అక్కడికక్కడే ఇద్దరు ప్రాణాలు వదిలారు



మరో ఇద్దరిని ఆసుపత్రిలో చేర్పించగా అక్కడ మరొకరు చనిపోయారు ఈ ప్రమాదంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు ఢీకొట్టిన లారీ డ్రైవర్ నిర్లక్ష్యమైంది కారణమని పేర్కొంటున్నారు వివరాల్లోకెళితే...

2లో

## పొంచి ఉన్న.. ప్రమాదం..!

**: పాడైపోతున్న ఫ్లాట్‌ఫామ్ పైకప్పులు..**
**: మరమ్మతులకు అధికారుల విస్మరణ**
**: ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా..?**



**కర్నూలు అర్బన్ నవంబర్ 18 ప్రభాతవార్త :**

కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు చేరువలో ఉండటంతో ప్రతిరోజు వేల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. పండుగల పర్వదినాల సమయంలో, మరింత ఎక్కువగా ప్రయాణికుల రాకపోకలు జరిగే కర్నూలు ఆర్టీసీ బస్టాండ్‌లో లోపాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా బస్సులు నిలిపే ఫ్లాట్ ఫామ్ ప్రాంతాల్లో పైకప్పు సిమెంట్ పెచ్చులు, ఊడి పడుతున్నాయి. ప్రయాణికుల తలపై పడితే ప్రాణానికి ప్రమాదమేనని స్థానికులు హెచ్చరిస్తున్నారు.13వ నెంబర్ ఫ్లాట్‌ఫాం తోపాటు అనేక ఫ్లాట్‌ఫాం లలో ఆర్చి గోడ పరిదిలు విరిగిపడి చాలా కాలం నుండే ఇలా ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. ఈ సమస్య చాలా కాలంగా ఉన్న, అధికారులు ఎందుకు పట్టించుకోకపోవడం లేదో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది. ఎవరికైనా ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా? ముందుగా మరమ్మతులు చేస్తే ప్రమాదం జరిగే అవకాశాలు ఉండవు కదా అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే పెద్ద ప్రమాదం తప్పదు" అని ప్రయాణికులు హెచ్చరిస్తున్నారు. బస్టాండ్ ఆధునీకరణ పేరుతో భారీ నిధులు ఖర్చు అవుతున్నా, కనీస మరమ్మతులు చేయకపోవడం ఆర్టీసీ నిర్వహణను ప్రశ్నార్థకంగా మారుస్తోంది.ప్రజల ప్రాణాలను ప్రమాదంలో ఉంచే ఈ నిర్లక్ష్యంపై సమగ్ర పరిశీలన చేసి, తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# గోనెగండ్ల మండలంలో పర్యటించిన కేంద్ర వ్యవసాయ శాఖ బృందం

**- గాజులదిన్నె,గోనెగండ్ల రైతులతో ముఖాముఖి - మద్దత్తు ధర ప్రకటించాలని రైతుల వినతి**



**గోనెగండ్ల, నవంబరు 18, ప్రభాతవార్త :** గోనెగండ్ల మండలంలో మంగళవారం కేంద్రవ్యవసాయశాఖ నుంచి వచ్చిన ఉన్నతాధికారుల బృందం,కర్నూలు జిల్లా పర్యటకలో బాగంగా మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్ల, గాజులదిన్నె గ్రామాలలో పర్యటించారు. ఈ గ్రామాలలో ఉల్లి సాగు చేసిన రైతులతో ముఖాముఖి మాట్లాడారు. కేంద్రబృందం సభ్యులైన కేంద్ర వ్యవసాయశాఖ డీప్యూటీ కమిషనర్ బీజే బ్రహ్మ, అండర్ సెక్రెటరి మనోజ్,డీప్యూటీ డైరెక్టర్ రాజీవ్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ హేమాంగ భార్గవ్, సెంట్రల్ హెడ్ శరమనస్‌లు గాజులదిన్నె, గోనెగండ్లలో ఉల్లి సాగుచేసిన గొరవ మనెప్ప, చాకలి రామచంద్రతో మాట్లాడారు. ఉల్లి పంటను గురించి అన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే గోనెగండ్ల మండలంలో ఎన్ని వేల ఎకరాలలో ఉల్లి పంటను సాగు చేశారు. ఖరీఫ్‌లో సాగు చేసిన ఉల్లి వల్ల ఎంత నష్టం వచ్చింది. ఎకరంకు ఎన్ని వేలు పెట్టుబడి అవుతుందని అడిగి తెలుసుకున్నారు. తెగుళ్ల సోకిన ఉల్లి పంటను బృందం సభ్యులు పరిశీలించారు.

**-ః తెగుళ్ల సోకడంతో దిగుబడి తగ్గిపోయింది పంట ఎండిపోయిందిః-** గొరవ మునెప్ప,కౌలు రైతు గాజులదిన్నె,గోనెగండ్ల మండలం.

కేంద్ర బృందం సభ్యులు గాజులదిన్నె గ్రామ పరిసరాలలో కౌలుకు తీసుకొని సాగు చేసిన గొరవ మునెప్ప తో మాట్లాడారు. ఎన్ని ఎకరాలు సాగు, పెట్టుబడి, ఎకరంకు ఎన్ని విత్తనాలు వాడారు, పంట ఎందుకు దిగుబడి రాలేదని ప్రభుత్వం సబ్సీడి విత్తనాలను అందిసు ్దా అని, ఎన్ని క్వింటాళ్ళ దిగుబడి వస్తుందని అడిగి తెలుసుకున్నారు. కోల్డ్ స్టోరేజీలో ఇక్కడ లేవా అని ప్రశ్నించారు. దీంతో రైతు మునెప్ప మాట్లాడుతూ ఈ ఏడాది మూడు ఎకరాలను కౌలుకు తీసుకొని రూ.4లక్షల పెట్టుబడి పెట్టి ఉల్లి పంటను సాగు చేశాను. అయితే అనుకోని విధంగా ఈ ఏడాది అధిక వర్షాలు కురిసాయి. దీంతో పంటకు తెగుళ్ల ఎక్కువగా సోకాయి. దిగుబడి పూర్తి తగ్గిపోయింది. గిట్టుబటు ధర లేదు. ఖరీఫ్ సాగు చేసిన ఉల్లి ఎక్కువ రోజులు నిలువ ఉండదు, సరిపోయే కోల్డ్‌స్టోరేజిలు లేవన్నారు. ఉల్లి పంటను సాగు చేసిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

**-ః ఒక ఏడాది గిటుబాటు ధర ఉంటే మూడేళ్ళ నష్టలే తిమ్మారెడ్డి, హెచ్ కైరవాడి ఉల్లి రైతు.**

ఎన్నిఎళ్లగా ఉల్లి ప ంటను సాగు చేసి నష్టపోతున్నాని గిట్టుబాట ధర ఎందుకు లభించడం లేదని ఈ ప్రాంతంలో పండిన పంటకు ఎప్పుడు గిట్టుబాటు ధర ఉంటుందని బృందం సభ్యులు హెచ్ కైరవాడి గ్రామ ఉల్లి రైతు తిమ్మారెడ్డిని అడిగారు. అందుకు రైతు తిమ్మారెడ్డి మాట్లాడుతూ తనకు ఉన్న రెండు ఎకరాలలో రూ.1.60లక్షలు పెట్టుబడి పెట్టి ఉల్లి పంటను సాగు చేశానన్నాడు. ఒక ఏడాది పంటను గిట్టుబాటు ధర పలికితే పలికితే మరో మూడేళ్ల పంటకు ధర ఉండదు. ఈ ఏడాది అధిక వర్షాలు కురిశాయి, దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. ఎకరంకు 80 క్వింటాళ్ల నుంచి 100 క్వింటాళ్లు దిగుబడి రావాల్సి ఉండగా ప్రస్తుతం కేవలం 20 క్వింటాళ్లకు మించి రావడం లేదన్నారు. పెట్టుబడులు మాత్రం ఏడాది ఏడాదికి పెరిగిపోతున్నాయి. ధర మాత్ర ం పెరగడం లేదన్నారు. అయితే ఉల్లి రైతులు ఈ ఏడాది దెబ్బతిన్నంగా ఎప్పుడు దెబ్బతినలేదని ఆయన తెలిపారు.

## నా కొడుకు చేతిలో.. మోసపోయాను

**(మొదటి పేజీ తరువాయి ) :** నాకు ఆరుగురు సంతానమని తెలిపారు. అందులో మూడవ కుమారుడు నేను అనారోగ్య స్థితిలో ఉన్నప్పుడు డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్లి నాతో రిజిస్టర్ కాగితాలపై సంతకాలు చేయించి అక్రమంగా 2: ఎకరాల పొలాన్ని ఆన్లైన్లో ఎక్కించుకున్నారని కన్నీరు పెట్టుకున్నారు. నా బాగోగులు చూసుకొని వృద్ధాప్యంలో నిన్ను పోషిస్తానని చెప్పి నన్ను రోడ్డున పడవేశారని తెలిపారు. ఏదేమైనా వంశపార్యపరంగా వచ్చే ఆస్తిని అందరికీ సమానంగా పంచటానికి నేను బ్రతికే ఉన్నాను కదా అని ఆ తల్లి పేర్కొన్నారు. తప్పుడు రిజిస్టర్ చేసుకున్న నా కన్నా కొడుకు పై చొరవ తీసుకొని రిజిస్టర్ ను నా పేరు మీద తిరిగి నమోదు చేయాలని అధికారులను వేడుకున్నారు. చట్టపరంగా నాకు న్యాయం కల్పించాలని ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తప్పుడు రిజిస్టర్ ను వెంటనే రద్దు చేయాలని కోరారు. డబ్బులు ఇచ్చేసుకో మతం నాకు లేదని ఆర్డీవో కార్యాలయం చుట్టూ నెలల తరబడి తిరిగిన నాకు న్యాయం జరగలేదని వివరించారు జిల్లా అధికారుల ఆదేశాలను డివిజన్ స్థాయి అధికారులు కాలయాపన చేస్తున్నారే తప్ప మోసం చేసిన కన్న కొడుకు పై ఇచ్చిన ఫిర్యాదును మళ్లీ ఉన్నతాధికారులకి ఆదేశాలు ఇవ్వడం ఎంతవరకు సబమని ప్రశ్నించారు ఏది ఏమైనాప్పటికీ కూటమి ప్రభుత్వంలో కాసులు ఇచ్చే అధికారులకు నాకు న్యాయం చేయడానికి ఎందుకు మొగ్గు చూపడం లేదని అధికారులను సూటిగా ప్రశ్నించారు కన్నతల్లిని మోసం చేసిన నా కొడుకు పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ తల్లి మీడియా ముందు వాపోయారు.

## ఏపిలో పెట్టుబడుల దిశగా మార్చే వేదిక విశాఖ

**(మొదటి పేజీ తరువాయి ) :** నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం అనాక్నరు. అంచనాలకు మించి పరిశ్రమలు అంధ్రప్రదేశ్‌వైపు పరుగెత్తి రావడము చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అబివృద్ధి మళ్లీ ట్రాక్పైకి వచ్చిందని నిరూపించిందని సదస్సుకు ఒక రోజు ముందే రాష్ట్రంలో పెట్టుబడుల వరద మొదలైందన్నారు. రూ 365304 కోట్లు పెట్టుబడులతో 1,26471 ఉద్యోగ అవకాశాలు సృష్టించే 35 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందము కుదుర్చుకోవడము చూస్తుంటే ప్రభుత్వంపై పారిశ్రామికివేత్తలో విశ్వాసము ఎలా ఉందో తేలతెల్లమైంది. తొలి రోజు ఒక్క రోజే రూ 8.26లక్షల కోట్ల బారీ పెట్టుబడులు వాటి ద్వారా 12.05లక్షల ఉద్యోగాలు నమోదవడము ఏపి సిఆర్డిఏ, ఎనర్జీ పుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వాణిజ్యం, ఐటి, ఎలక్ట్రానిక్స్, టూరిజం, మున్సుపల్ వంటి కీలక శాఖల్లో ఒప్పందాలు కుదరవడము పెట్టుబడులను సమగ్రంగా అకర్షిస్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపించిందన్నారు. అంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సియం చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యైహాత్మకంగా చేసిన కృష్టికి ఈసదస్సు ప్రతిఫలంగా నిలిచిందని జగన్‌రెడ్డి విధ్వంసకర విదానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెల్లిపోయిన రెన్యూ హీరో ఫ్యూచర్స్ ఏబిసి వంటి కంపెనీలు సైతము చంద్రబాబు అనుసరిస్తున్న విదానాలు లోకేష్ అమలు చేస్తున్న స్పీడ్ అప్ డూయింగ్ బిజినేష్‌కు అకర్షితులై తిరగి రాష్ట్రానికి వచ్చాయన్నారుఅలాగే సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదముపై మంత్రి దిగ్రాంతి వ్యకకతన చేశారు. బస్సు, ట్యాంకరు డీ కొట్టడముతో 42మంది చనిపోవడము అత్యంత బాదాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శ్రీరాములు కార్పోరేషన్ డైరెక్టర్లు ఉప్పరి సురేస్‌కుమారు దూదేకుల దస్తగిరి పాల్గొన్నారు.

## మామను పొట్టన పెట్టుకున్న.. కసాయి అల్లుడు..

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇంట్లోనాకు, నా కూతురికి మనశాంతి లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ చెంప మీద కొట్టాడు..దీంతో కోపోద్రేక్తుడైన నరసింహులు నన్నే అవమానిస్తావా అంటూ మంచం మీద ఉన్న గోవిందయ్యను కిందికి తోసాడు.. ఎదపై కూర్చొని గోవిందయ్యగొంతును గట్టిగా నులిమి హత్య చేసినట్లు తెలిపారు..కాగా మృతుడు గోవిందయ్య భార్య తిప్పమ్మ ఫిర్యాదు మేరకు సిఐ మంజునాథ్‌దుద్ది గ్రామం చేరుకుని సంఘటన స్థలంను పరిశీలించారు.. మృతిచెందిన గోవిందయ్య ఇంట్లోకి వెళ్లి హత్య చేసిన విధానాన్ని తానేస్వయంగా పరిశీలించారు..ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మంజునాథ్ తెలిపారు..

**క్లూస్‌టీమ్‌తో హత్య సంఘటన పరిశీలనః-**

దుద్ది గ్రామంలో జరిగిన హత్య సంఘటనకు సంబందించి జిల్లా ఎస్పీ దృష్టికి వెళ్లగా ఆయన వెంటనే జిల్లా కేంద్రంలోని క్లూస్‌టీమ్‌ను హత్య సంఘటన స్థలానికి పంపించారు.. దీంతో కోసిగి సిఐ మంజునాథ్‌తో కలసి వారు దుద్ది గ్రామం చేరుకుని హత్యగావింపబడిన ప్రాంతంను, పరిసరాలను పరిశీలించి అనుమానం ఉన్న వస్తువులను తీసుకుని భద్రపరిచారు.. హత్య ఎలా జరిగిందోఆరా తీసి హత్యకు సంబందించిన పరికరాలను పరిశీలించారు..అనంతరం నివేధికను జిల్లా పోలీసు అధికారులకు అందిస్తామన్నారు..

## రిలే నిరాహార దీక్షలకు గజ్జహళ్లి గ్రామ యువకుల మద్దతు



**హొళగుంద, నవంబరు18, ప్రభాతవార్త;** ఆదోని ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేయాలని, పెద్దహరివాణం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో పెద్దహరివాణం గ్రామ మండల సాదన కమిటీ ఆధ్వర్యంలో ఆదోనిలో భీమాస్ సర్కిల్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం మూడోరోజుకు చేరుకున్నాయి. ఈ మేరకు హొళగుంద మండలం గజ్జహళ్లి గ్రామానికి చెందిన గ్రామ యువకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.వారు మాట్లాడుతూ ఆదోని ప్రాంతం పేరుకే రెండో ముంబాయి అని, అభివృద్ధిలో శూన్యమన్నారు. ఇప్పటికైనా పాలకులు మేల్కొని ఆదోని ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆదోని ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేయాలని, పెద్దహరివాణం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమిస్తామన్నారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రామలింగ, ఆర్‌టీఐ యాక్ట్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యుడు వడ్డే విశ్వనాథరాజు, టీడీపీ యువ నాయకుడు హరూన్‌బాషా, రమేష్ ఆచారి, రంగస్వామి, పంప పాల్గొన్నారు.

## కార్మిక కర్షక ఐక్యతతో పోరాటాలకు సిద్ధం

**- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మీ**



**బేతంచెర్ల, నవంబరు 18, ప్రభాతవార్తః** దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక, కర్షక వర్గాల ఐక్యతతో పోరాటాలకు సిద్దం కావాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మీ పిలుపునిచ్చారు. సిఐటియు నంద్యాల జిల్లా మూడవ మహాసభల ముగింపు సందర్భంగా మంగళవారం సా ్థనిక ఫంక్షన్‌హాల్ నందు జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో 12 సంవత ్సరాలుగా నరేంద్రమోడీ ఆధ్వర్యంలో కార్పొరేట్ వ్యవస్థలకు దోచిపెట ్డం తప్ప పేదలకు చేసింది ఏమి లేదని ఆమె అన్నారు. కార్మికులు ఎన్నోపోరాటాలు చేసి సాధించిన చట్టాలను నాలుగు లెబర్ కోడ్‌లతో తుంగలో తోక్కారన్నారు. ప్రభుత్వ రంగాల్లో పనిచేసే ఉదో ్యగుల పనివేళలను 8 గంటల నుంచి 13 గంటలకు మార్చడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఆమె అన్నారు. ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడేందుకు అన్నివర్గాల వారు కలిసి రావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం పలు అంశాలకు సంబంధించిన తీర్మాణాలపై కమిటీ ఆమోదం తెలపడం జరిగింది. నంద్యాల జిల్లా నూతన సిఐటియు కమిటీ అధ్యక్షులుగా యేసురత్నం, కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా తిరుపతయ్యతో పాటు మరో 16 మందితో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. స్థానిక సిఐటియు నాయకులు యల్లయ్య, సాధిక్ ఉశేన్, రామాంజనేయులు, పలురంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**పాములపాడు, నవంబరు 18, ప్రభాతవార్తః** జాతీయ గ్రంధాలయ వారోత ్సవాల సందర్భంగా గ్రంధాలయ అధికారి సివి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, స్కిపింగ్, మిజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి ముగింపు వేడుకల్లో బహుమతులు ప్రధానంచేయడం జరుగుతుందని గ్రంధాలయ అధికారి తెలిపారు.గ్రంధాలయ సేవలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో త్రాగునీటి పైపులైన్ పనులకు భూమి పూజ



**వెల్దుర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని 15వ వార్డు ఎస్సీ కాలనీలో కాలనీవాసుల విన్నప ం మేరకు పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు త్రాగునీటి పైపులైన్, డ్రైనేజి పనులకు సంబంధించి మంగళ వారం మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాం గౌడ్ భూమి పూజ చేశారు. ఆయన తెదేపా నాయకులు, కాలనీ వాసులతో కలిసి టెంకాయ కొట్టి జెసిబితో పనులు ప్రారంభించారు. ప్రజలకు మౌలికవసతులు కల్పించడమే తెదేపా ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెదేపా నాయకులు ఎర్రబజారు, మోష, నరేష్, రాఘవేంద్రగౌడ్, రాంబాబు, కిరణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**వెల్దుర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త :** వెల్దుర్తి శాఖా గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్బంగా మంగళవారం విద్యార్థులకు గ్రంథాలయాల ఉపయోగం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులను గ్రంథాలయాధికారిణి తోటమ్మ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఈనెల14 నుంచి 20వ తేది వరకు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో నిత్యం ఒక కార్యక్రమంతో ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల20న ఈ పోటీ పరీక్షల విజేతలకు, పాల్గొన్న వారికి బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. హెల్పి ్ంగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహ నాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**ఆళ్లగడ్డ, నవంబరు 18, ప్రభాతవార్తః** మాధకద్రవ్యాల వాడకం వల్ల అనేక అనర్థాలకు దారితీసు ్తుందని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆళ్లగడ్డ మున్సిపాలిటి శానిటరీ ఇన్‌స్పెక్టరు బాలస్వామి తెలిపారు. మంగళవారం కమిషనర్ పి కిశోర్ అదేశాల మేరకు అనంత డిగ్రీ కళాశాల, ప్రజ్ఞా కళాశాలల్లో నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు తెలిపి డ్రగ్స్‌కు దూరంగా ఉండడం వల్ల మంచి జీవనాన్ని, ఆరోగా ్యన్ని కాపాడుకోవచ్చన్నారు. మంచి ఆటలు ఆడుకొని ధృడమైన శరీరాన్ని పొందడంతో పాటు బాగ చదువుకోవచ్చని ఆయన తెలిపారు. శానిటేషన్ సెక్రెటరీలు అరుణ్, సూర్యం, కృష్ణ పాల్గొన్నారు.

## సిఐ రమేష్‌బాబు ఇంట్లో అయ్యప్ప పూజ



**కొలిమిగుండ్ల, నవంబరు 18, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ పక్కనున్న సిఐ రమేష్ బాబు ఇంటివద్ద అయ్యప్ప పూజ మండలం లోని ఉన్న అన్నిగ్రామాల అయ్యప్పమాల దారు లందరు మరియు మండలంలోని శివమాల ధరించిన భక్తులు సిఐ ఇంటివద్ద ఘనంగా అయ్యప్ప పాటలతో మారుమ్రోగించారు. సిఐ రమేష్‌బాబు సొంత నిధులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో సుమారు 200 మంది అయ్యప్ప భక్తులు, శివ భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు కోవెలకుంట్ల మేజరు పంచాయతీ గ్రామ సభ

**కోవెలకుంట్ల, నవంబరు 18, ప్రభాతవార్త :**

కోవెలకుంట్ల మేజరు పంచాయితీ గ్రామ సభ స్థానిక బివిసుబ్బారెడ్డి పార్కు నందుయ నిర్వహించడము జరుగుతుందని ఈఓ ప్రకాశ్‌నాయుడు చెప్పారు. ఈసభ ఉదయం 10.30నిమిషాలకు సర్పంచు మెట్ల సరల అధ్యక్షతన నిర్వహించడము జరుగుతుందని చెప్పారు. కావును వార్డు మెంబర్లు, యంపిటిసి, జెడ్పిసిలు, అలాగే అదికారులు ప్రజలు తప్పక హాజరు కావాలని అయన కోరారు. సబ అనంతరము స్థానిక కుందూ నది వద్ద ఉన్న పార్కులో కార్తీక వనభోజనము ఏర్పాటు చేశారని అయన చెప్పారు.

## గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పోటీలు




**గడివేముల, నవంబరు 18, ప్రభాతవార్త;** గడివేముల శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళ వారం విద్యార్థినీ, విద్యార్థులకు గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జీఎస్టీ సంస్కరణలపై వ్యాసం అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో చదువుతున్న 8, 9, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఈనెల 20వ తేదీన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేస్తామన్నారు.ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాల్యం పిల్లల హక్కు..



**హొళగుంద, నవంబరు18, ప్రభాతవార్త;** బాల్యం పిల్లల హక్కు అని, బాలలను ఎవరూ బాల కార్మికులుగా మార్చొద్దని పాఠశాల హెచ్‌ఎం నీలకంఠ, ఎంవీ ఫౌండేషన్ మండల కో ఆర్డినేటర్ ఆర్.సేవానాయక్ అన్నారు. ఈ మేరకు మంగళ వారం మండలంలోని వందవాగిలి గ్రామంలోని హైస్కూల్లఓ బాలల హక్కుల వారోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాల్యం పిల్లల హక్కు అని, పిల్లపై పనిభారం వద్దు, పిల్లల కష్టం దేశనికి అనే నినాదాలతో ర్యాలీ చేపడుతూ అవగాహన కల్పించామన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం పిల్లలందరూ బడిలోనే ఉండాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లలను బడులకు పంపాలని, పెద్దలు పనులకు వెళ్లాలని సూచించారు. ఉపాధ్యాయులు శివశంకర్, సులోచన, ఎంవీ ఫౌండేషన్ క్లస్టర్ ఆర్గనైజర్ విజయ్, భారతి, మౌలాసాబ్, శేఖన్న పాల్గొన్నారు.

## ప్రాతకోటలో పశువుల గర్భకోశవ్యాధినివారణకు ఉచిత వైద్యాశిభిరము



**పగిడ్యాల, నవంబరు 18,ప్రభాతవార్త :** రాష్ట్రీయ గోకులమిషన్ క్రింద పశువులలో గర్భకోశ వ్యాదుల నివారణ చికిత్స పశువైద్యాశిభిరము మంగళవారం పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట పశుసంవర్ధకశాఖ పశువైద్యాధికారి డాక్టర్ డిపి. విజయభాస్కర్ ఆధ్వర ్యంలో నిర్వహించారు. ప్రాతకోట పశువైద్యాల శాల పరిధిలో ఉన్న పశువులు ఎదకు రాని, ప్రసవించనీ, గర్భంధరించని సమస్య ఉన్న పశువులను పరీక్షించి ఉచితంగా మందు పంపిణీ చేయడానికి ఉచిత పశువైద్యశిభిరము ఏర్పాటు చేయడం జరిగిందనీ ముఖ్యఅతిధిగా హాజరైన జూపాడుబంగ్లా పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రామాంజినాయక్, ప్రాతకోట పశువైద్యాధికారి డాక్టర్ డిపి విజయభాస్కర్‌లు అన్నారు. ఉచిత పశువైద్యా శిభిరములో 45పశువులకు వైద్యచికిత్సలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. పశుసంవర్ధకశాఖ సిబ్బంది, టిడిపి నాయకులు డాక్టర్ నాగశేషులు, రైతులు పాల్గొన్నారు.

## లారీ బీభత్సం.. ముగ్గురు మృతి

**(మొదటి పేజీ తరువాయి ) :** నగరం లోని గురురాఘవేంద్ర నగర్ సమీపం లో బెంగుళూరు వైపు వెళుతున్న లారీ రిపేరింగ్ కావడంతో... కేశవ గ్రాండ్ హోటల్ సమీపంలో లారీ ఆపుకొని డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు రిపేరు చేసుకున్నారు. తరువాత రోడ్డు దాటుతున్న ఆ నలుగురు వ్యక్తులపై కర్నూలు నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న లారీ అతి వేగంగా వచ్చి డీ కొట్టింది. అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు. ప్రాణాపాయ స్థితిలో ఇద్దరిని కర్నూలు సర్వజన ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించగా ఒకరు మృతి చెందారు. మరొకరు ప్రాణాపాయ స్థితిలోకొట్టుమిట్టాడుతున్నారు. మృతుల వివరాలు నగరానికి చెందిన లక్ష్మీనారాయణ వడ్డే శ్రీనివాసులు రామిరెడ్డి ఇంతియాజ్ గా గుర్తించారు విషయం తెలుసుకున ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలి కి చేరి ట్రాఫిక్ ను క్లియర్ చేసి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

## ఎస్సీ కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు



**రుద్రవరం, నవంబరు 18, ప్రభాతవార్తః** రుద్రవరం మేజర్ పంచాయితీ పరిధిలోని రెడ్డిపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో సర్పంచ్ బైరి విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వీధి లైట్లు ఏర్పాటు చేసినట్లు వైసీపీ నాయకులు బైరి బ్రహ్మం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత 20 రోజుల క్రితం కాలనీలో కోతులు విద్యుత్‌తీగలపై నడిచి కిందికిలాగడంతో దాదాపు 50 వీధి లైట్లు ఒకేసారి దెబ్బతిన్నాయన్నారు. గ్రామస్థులు ఈసమస్యను తమ దృష్టికి తీసుకురావడంతో దెబ్బతిన్న పాత ఎల్‌ఈడి బల్బులు తొలగించి వాటి స్థానంలో కొత్త ఎల్‌ఈడి బల్బులు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.

## నాణ్యమైన విద్యను అందించే దిశగా శిక్షణ..



**కోసిగి, నవంబరు 18, ప్రభాతవార్త :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి పాఠశాలలను బలోపేతం చేయడం కోసమే శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి బాలయ్య అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పి బాలుర పాఠశాలలో టీచ్‌టూల ్ అబ ్జర్వేషన్‌పై మండల స్థాయిలో శిక్షణ తరగతులు జరిగాయి. ఈ శిక్షణ తరగతుల్లో శిక్షకులు శ్రీధర్‌బాబు, శ్రీలతలు ఆయా హెడ్మాస్టర్లకు శిక్షణ ఇచ్చారు.. ఇందులో స్కూలక్షలోన టీచ్‌టూల్ తరగతి గదిని పరిశీలించేందుకు ఉపాధ్యాయుల ద్వారా గుర్తించి సహజ సామర్థ్యాలు, నైపుణ్యాలు పెంపొందించి వాటిని అభివృద్ధి పరిచి అందరికి నాణ్యమైన విద్యను అందించడమే ఈ శిక్షణ తరగతుల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ శిక్షణ తరగతులకు సంబందించి మొదటిగా మండలంలోని పలు పాఠశాలల హెచ్‌ఎంలు 11 మంది పాల్గొల్సి ఉండగా అందులో 10 మాత్రమే శిక్షణలో హాజరు అయ్యారు. విద్యకు సంబందించిన వివిధ అంశాలను తెరపై చూపించి వివరించడం జరిగింది. సిఆర్‌పిలు అనంతరామ్, యోహాన్, బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం.పరిమళదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**కోడుమూరు,నవంబర్ 18, ప్రభాతవార్త ః** కోడుమూరు పట్టణంలో ఈ నెల 14వ తేది నుంచి ప్రారంభమైన 58వ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ఘనంగా ముగిసాయి. ఈ వారోత్సవాల సందర్భంగా లైబ్రరీ అధికారి అశోక్ స్థానిక జిల్లా పరిషత్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు విజ్ఞానం అందించే పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. అంతే గాక విద్యార్థులల్లో పోటీ తత్వం పెంచేందుకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ముగింపు వారోత్సవాల సందర్భంగా బాలికల పాఠశాలల్లో విద్యార్థినులకు క్విజ్ పోటీలను ఎంతో ఆకర్షించాయి. వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలల్లో గెలుపొందిన విద్యార్థినులకు లైబ్రరీ అధికారి అశోక్ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిరాదేవి పాల్గొన్నారు.

## బంకులను తొలగించాలని డిఎల్‌పివోకు వినతి

**కోడుమూరు,నవంబర్ 18, ప్రభాతవార్త ః** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడకు అడ్డదిడ్డంగా వేసిన బంకులను తొలగించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రుడు డిఎల్‌పివో లక్ష్మీదేవి,ఈవోఆర్డీ మంజులకు విన్నవించారు. మంగళవారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంకు డిఎల్‌పివో వచ్చిన సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం కలిసి బంకులను తొలగించాలని కోరారు. ఈ బంకుల వల్ల పాఠశాలకు వచ్చే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కల్గిస్తున్నాయన్నారు. వీటి వల్ల ఈ మర్గాన ఎంతో రద్దీగా ప్రధాన రహదారి గుండా వాహన రాక పోకల వల్ల విద్యార్థుల ప్రమాదాల బారిన పడే అవకాశాలున్నాయని అన్నారు. ఈ విషయంపై తాము ఇది వరకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయామని, అంతే గాక ఇక్కడి పంచాయతీ అధికారులకు విన్నవించామన్నారు. తామిచ్చిన వినతిపత్రంపై పంచాయతీ అధికారులు ఇప్పటికీ రెండు సార్లు బంకుల నిర్వాహకులకు నోటీసులు ఇచ్చినా వాటిని లెక్కచేయడం లేదన్నారు. ఈ విషయంపై స్పందించిన డిఎల్‌పివో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులకు ఇబ్బందులు కల్గించే వాటిని తక్షణమే తొలగించాల్సిందేనన్నారు. ఈ విషయంపై ఇక్కడి పంచాయతీ అధికారులకు బంకులను తొలగింపుపై ఆదేశాలిచ్చారు.

## 21నుండి అయ్యప్పస్వామి విళక్కి (దీపోత్సవ)పూజలు

**కోవెలకుంట్ల, నవంబరు 18, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈ నెల 21నుండి 23వరకు అయ్యప్ప స్వామి విళక్కిపూజలు నిర్వహిస్తునట్లు గురుస్వామి కె.మురళీ కృష్ణ చెప్పారు. మంగళవారము స్థానిక విలేకర్లతో అయన మాట్లాడుతూ 21వ తేదిన మార్గశిర మాసం శుక్ల పాడ్యమి శుక్రవారము అనురాధ నక్షత్రం రోజున గణపతి పూజ పుణ్యాహవాచనము రక్షాబందము అఖండదీప స్థాపనం నవగ్రహ మండపారాదన గణపతిహోమం నిర్వహిస్తామన్నారు. 22వ తేదిన మార్గ శిర శ:ఉక్ల విదియశనివారము జ్యేష్టనక్షత్రం కుముద్వతి పవిత్ర జలాలను దీక్షా స్వాములచే సంగ్రహించి శింగారి మేళంతో గుడి వద్దకు తీసుకువచ్చి అయ్యప్పకు అష్టోత్తరశత కలశ స్నపనము అష్టాభిషేకము ఉదయం జరుగును. పూజా కార్యక్రమము అనంతరము భక్తాదులకు భోజన సదుపాయం సాయంత్రం విళక్కి గ్రామోత్సవము జరుగునన్నారు. 23వ తేది మార్గ శిర మాసం శుక్ల తదియ అదివారము మూలా నక్షత్రం పడి పూజ సాయంత్రం 6గంటలకు హర హరఅయ్యప్ప స్వామి దేవాయలములో నిర్వమించడము జరుగుతుందని చెప్పారు. కావున భక్తాదులందరు పాల్గొని అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కావాలని అయన కోరారు.

## స్వామిత్వ కొలతలు సక్రమంగా లేనివారికి సరి చేస్తాం



**కోవెలకుంట్ల, నవంబరు 18,ప్రభాతవార్త :** స్వామిత్వ కొలతలు సక్రమంగా లేనివారికి సంబందించిన ఇల్లకు తిరిగి కొలత వేయడము జరుగుతుందని ఈఓఆర్డి ప్రకాశ్‌నాయుడు చెప్పారు. మంగళవారము మండల పరిదిలోని సౌదరదిన్నె గ్రామంలో స్వామిత్వ ప్రత్యేక గ్రామ సభ సర్పంచు మదుసూదనరెడ్డి అద్యక్షతన నిర్వహించారు. ఈసభకు యంపిడిఓ వరప్రసాదు, ఈఓపిఆర్డి ప్రకాశ్‌నాయుడు పాల్గొన్నారు. సభలో కొందరు స్వామిత్వ కొలతలు సక్రమంగా లేవని అర్జిలు ఇవ్వడము వారికి సంబందించిన కొలలు తిరిగి నిర్వహిస్తాయని చెప్పారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**కోవెలకుంట్ల, నవంబరు 18,ప్రభాతవార్త :** 58వ గ్రందాయల వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వం ఉన్నత పాఠశాల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు గ్రందాలయఅ అదికారి బాలతిమ్మారెడ్డి చెప్పారు. ఈపోటీలు ప్రదానోపాద్యాయుఉల మల్లికార్జున నేతృత్వంలో నిర్వహించారు. ఈసందర్బముగా హెచ్‌యం మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి పోటీ త్వం పరీక్షలకు హీజరై బహుమతులను సాదించాలని సూచాంచారు. ఈకార్యక్రమంలో ఉపద్యాయులు శ్రీనివాసులు, బి.తిరుపతిరెడ్డి గిద్దలూరు బిడిసి గ్రందాలయ నిర్వహకులు మద్దులేటి పాల్గొన్నారు.

## సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలి



**హాలహర్వి, నవంబరు18, ప్రభాతవార్త;** సీపీఐ 9వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునిస్వామి అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన హాలహర్విలో సీపీఐ మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలో మతోన్మాద, ఉన్మాది చర్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో అభివృద్ధి కనిపించడంలేదని వాపోయారు. కూటమి ప్రభుత్వం అవకాశవాద రాజకీయాలు చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ, కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.సీపీఐ నాయకులు రంజన్, బీరప్ప, మోసయ్యగౌడ్, రెడ్డప్ప పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సేవలు మరువలేనివి..

**ఆదోనిలీగల్, నవంబరు18, ప్రభాతవార్త ;**

ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా పనిచేసే వారే జర్నలిస్టులని, జర్నలిస్టుల సేవలు మరువలేనివని ఆదోని అవోపా, వామ్ పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా పేర్కొన్నారు. ఆదోనిలో ఆదోని పట్టణ ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా), ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (వామ్), లయన్స్ క్లబ్, ఐఐఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జర్నలిస్ట్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదోని అవోపా, వామ్ పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా జర్నలిస్టులకు శాలువా వేసి సత్కరించి వారి సేవలను కొనియాడారు. జర్నలిస్టులు సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. జర్నలిస్టులు వాస్తవాలను తెలియజేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తారన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సేవలను ప్రతిఒక్కరూ గుర్తించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులను అవోపా, వామ్, లయన్స్ క్లబ్, ఐఐఎఫ్ ఆధ్వర్యంలో సన్మానించుకోవడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అవోపా కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు ఎం.వెంకటేశ్వర్లు, పి.రఘు, రత్నయ్య, అవోపా మహిళా విభాగం అధ్యక్షులు వంకదారు మమతాశ్రీ, కాకుబాల్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే.. కూటమి ప్రభుత్వ లక్ష్యం

– మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణారెడ్డి – వీబీఆర్‌లో 21లక్షల 15 వేల చేప పిల్లలు విడుదల





**వెలుగోడు, నవంబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మత్స్యకారుల జీవనోపాధిని మెరుగు పరచడానికి కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అందించేలా లక్ష్యంతో పని చేస్తుందని ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగాల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం వెలుగోడు తెలుగుగంగ జలాశయంలో మత్స్యశాఖ అధ్వర్యం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోచన పథకం కింద చేప పిల్లలను విడుదల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని వెలుగోడు తెదేపా నాయకులు ముల్లా అబ్దుల్ కలాం, మోమిన్ రసూల్, సింగిల్ విండో చైర్మన్ మండ్ల శంకర్‌రెడ్డి, ఖలీల్, రఘుస్వామిరెడ్డి, మాజీ ఎమ్పీటీసీ శీలం వీరభద్రుడు, భూపాల్‌చౌదరి, వజీర్ భాషా,వెంకట రమణ, జంబులయ్య, అధికారులు గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసి కట్ల, రోహు, మ్రిగల్ రకాలకు చెందిన 21లక్షల 15వేల చేప పిల్లలను వీబీఆర్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీశైల నియోజవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి కృషితో ఇంత భారీ స్థాయిలో వీబీఆర్ చేప పిల్లలను మత్స్యశాఖ విడుదల చేయడానికి తీసుకొనిరావడం అనంద దాయకమన్నారు. మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ హిరా నాయక్, డిప్యూటి డైరెక్టర్ రంగనాథ్‌లు మాట్లాడుతూ శాఖ అధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి అవగాహన కల్పిస్తూ, మత్స్యకారులు తప్పకుండా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దారు చంద్రశేఖర్, అర్ఐ సత్యనారాయణరెడ్డి, గ్రామపంచాయితీ కార్యదర్శి నాగేంద్ర, మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ ఫిషరీస్ రవికుమార్, ఎఫ్‌డీఓ భరత్ లాల్, ఫిష్ సీడ్ సరఫరా అధికారి పామన్న, విజయరాజు,చంద్ర, లోకేష్, శిరోమణి, శివ, అనోక్, వీఆర్‌ఓలు అన్వర్, ఫర్జానా, సురేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నయనాళప్ప క్షేత్రములో ఘనంగా ముగిసిన ఉత్సవాలు..!

: పటిష్టబందోబస్తు ఏర్పాటు చేసిన సిఐ



**కోవెలకుంట్ల, నవంబరు 18,ప్రభాతవార్త :** కార్తీక మాసము చివరి సోమవారము, నయనాళప్ప క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. మంగళవారముతో ఉత్సవాలు ఘనంగా ముగివాయి ప్రతి ఏడాది కార్తిక మాసములో శైవ క్షేత్రమైన నయనాళప్ప క్షేత్రలో ఉత్సవాలు కనుల పండుగా నిర్వహిస్తారు. ఈ క్షేత్రములో సంజామల మండలంలోని అక్కంపల్లె గ్రామ శివారుల్లో ఉన్నది. ఈ క్షేత్రానికి దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని ఇక్కడి ప్రజల నమ్మకము అలాగే క్షేత్రములో ఉన్న ఈబూది పండ్లను తాకితే అ పరమ శివుడిన తాకినంతగా పుణ్యము కులుగుతుందని ఇక్కడి జనము నమ్ముతారు, అలాగే ఇక్కడ క్షేత్రములో మహిళలు ద్వీపాలు వెలిగిస్తే సంతాపన ప్రాప్తి కలుగుతుందని నమ్మకముతో మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి అలయం వెలుపల ద్వీపాలను వెలిగించారు. అలాగే క్షేత్రములో వివిద కళాకారులు చేసిన చెక్కభజన, కోళాటాలు, పల్లె ప్రజలు పాడుకునే జానపద గేయాలు అందరిని అకట్టుకున్నాయి. అలాగే మూడు రకాలు వృషభరాజుల పోటీలు నిర్వహిస్తున్నారు. అయితే అన్ని ఒక ఎత్తు అయితే ఈఏడాది అక్కడ క్షేత్రానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కులుగకుండా సిఐ హనుమంతు నాయక్ ఏర్పాటు చేసిన బందోబస్తు శబాష్ అనే రీతిలో ఉంది. అర్‌అండ్‌బి రోడ్డు ఎంట్రీ నుండి క్షేత్రములోపల గర్భ గుడి వరకు బందో ఏర్పాటు చేయడముతో అక్కడకు వచ్చిన భక్తులు సిఐ సేవలను ప్రశంసించారు. ప్రతి ఏడాది ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు కాని ట్రాఫిక్ సమస్యల అలాగే అలయంలో తోపులాట వంటి సమస్యలతో ఎన్నో ఇబ్బందులు పడే వారు కాని ఈసారి హనుమంతునాయక్ తీసుకున్న నిర్ణయాలతో భక్తులకు దేవుడి దర్శణము కూడా ఎంతో సంతృప్తి నిచ్చిందని అక్కడకు వచ్చిన భక్తులు అన్నారు.

## కుష్టువ్యాధినివారణ సర్వేను పరిశీలించిన అధికారులు



**పగిడ్యాల, నవంబరు 18, ప్రభాతవార్త :** ఈనెల 7వతేదీ నుండి 30వతేదీవరకు పగిడ్యాల ఆరోగ్యకేంద్రం పరిధిలోని అన్నిగ్రామాలలో లెప్రసిపై సర్వేలో ప్రతి ఇంట్లో కుటుంబసభ్యులతో సిబ్బంది సర్వే కొనసాగిస్తున్నారు వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో పగిడ్యాల మండల పరిధిలోని పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాతకోట ప్రాథమి ఆరోగ్యకేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలలో కుష్టువ్యాధి నివారణ సర్వేను జిల్లా ఏఎంఓ సత్యనారాయణ, జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖరరావు మంగళవారం పరిశీలించారు. వారు ఇంటింటికి గృహాలను సందర్శించి సర్వలేనిమచ్చలు ఉన్నాయా లేవా అనీ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఉన్న అధైర్యపడవలసిన పనిలేదనీ నివారణకు చికిత్సలు ఉన్నాయనీ దైర్యంగా వుండాలనీ తెలిపారు. గృహాలను సందర్శిస్తున్న నేపథ్యంలో నివాసం ఉన్న ప్రదేశంలో చుట్టుపక్కనున్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ ప్రజలకు సూచించారు. అదేవిధంగా ప్రత్యేకంగా దోమల లార్వా నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఏఎంఓ సత్యనారాయణ, జిల్లా మలేరిగా అధికారి చంద్రశేఖరరావు మండల కేంద్రమైన పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, మండల పరిధిలోని ప్రాతకోట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సందర్శించారు. ల్యాబ్‌లను తనిఖీ చేసి ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులకు తగిన సూచనలు చేశారు. నంద్యాల జిల్లా ఏఎంఓ సత్యనారాయణ, జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖరరావు, వైద్యాధికారులు డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ పూజారాణి, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలుకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి..





**కోసిగి, నవంబరు 18, ప్రభాతవార్త :** మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో దీనికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఎక్సైజ్, ప్రొహిబిషన్ సిఐ భార్గవరెడ్డి అన్నారు.."పియం నషా ముక్త్ భారత్ అభియాన్" లో భాగంగా మంగళవారం స్థానికి బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ శ్రీదేవి, జిల్లా ఎక్సైజ్ అధికారి సుధీర్‌బాబుల ఆదేశాలతో పాఠశాలలోని విద్యార్థులకు ఈ మాదక ద్రవ్యాల నిర్మూలనంపై చిత్రలేఖనం, వ్యాసరచన, పాటలు పాడడం, కవితలు రాయుట, చదువుట లాంటి పోటీలను నిర్వహించారు.. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.. ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాలను గుర్తించి డ్రగ్స్‌కు అలవాటు పడిన వారిని బయటకు తీయడం వంటి అంశాలను పద్ధతిగా వివరించేందుకు ఇది ఒక వేదికగా నిలువ నుందన్నారు.. ఇంట్లో వారు ఎవరైనా కూడా ఈలాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లయితే వారిని నివారించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.. చివరిగా మత్తు పదార్థాలను నిర్మూలించడంలో అందరు తమ వంతు భాగస్వాములు కావాలంటూ ప్రతిజ్ఞ చేయించారు.. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది, పాల్గొన్నారు..

## ఆధార్ సెంటర్‌ను తనిఖీ చేసిన జెడ్పిసిఓ

**సి.బెళగల్, నవంబర్ 18, ప్రభాతవార్త :**



సి.బెళగల్ మండల పరిధిలోని సి.బెళగల్ మండలంలోని జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ను జిల్లా పరిషత్ అధికారి నా సిరా రెడ్డి సోమవారం తనిఖీ చేశారు ఈయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల ఆదార్లను తప్పులను సరిచేసి పరిష్కరించాలని ఆయన తెలిపారు. సి.బెళగల్ మండలంలోని పలుకు దొడ్డి గ్రామంలో చేత్త సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు అక్కడ వానపాములు కాంపోర్ట్స్ ఎరువులను పరిశీలించారు గ్రామంలోని గ్రీన్ అంబాసిడర్లు చెత్త సేకరణను సేకరించి గ్రామపంచాయతీ సంపాదన పెంచే విధంగా కృషి చేయాలని ఆయన తెలిపారు ఆయన ఉంటే పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ గ్రీన్ అంబాసిడర్లు తదితరులు ఉన్నారు

## హిడ్మా ఎన్కౌంటర్‌పై న్యాయవిచారణ జరపాలి..



**కర్నూలు, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్ర,తెలంగాణ సరిహద్దుల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి గ్రామంలో మావోయిస్టు ప్రముఖ నాయకుడు హిడ్మ ఆయన భార్య, మరికొందరు మావోయిస్టులను పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్ పేరుతో దుర్మార్గంగా హతమార్చరాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఒక ప్రకనలో తెలియజేస్తూ, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ముందుకొచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మొండిగా 2026 సంవత్సరం మార్చి ఆఖరి నాటికి నక్సలైట్లను మావోయిస్టుల ను అంతం చేస్తామని హత్యాకాండ కొనసాగిస్తూ దేశ పౌరులను చంపు తున్నదని, ఇది రాజ్యాంగ విరుద్ధమని, బూటకపు ఎన్కౌంటర్లు హత్యకాండ ఆపి ఇప్పటికైనా మావోయిస్టులతో శాంతి చర్చలు సంప్రదింపులు జరిపి మావోయిస్టులు ఉంచుతున్న ప్రజా సమస్యలను కొన్నిటిని అయినా పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కోడుమూరులో కేంద్ర బృందం పర్యటన



**కోడుమూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :** భారీ వర్షాల మూలంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా కేంద్రబృందం పర్యటించడంలో భాగంగా మంగళవారం కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో రైతులు సాగుచేసిన ఉల్లి పంటలను కేంద్రబృందం పరిశీలించింది.ఆ బృందం లోని బి.జె బ్రహ్మ, మనోజ్, శ్రీరాజీవ్ కుమార్, హేమంగ బార్గవ్‌లు ఇక్కడకు వచ్చారు. రైతులు బృందం ప్రతినిధులకు గోడును విన్నవించారు. తమ పంటలు అధికవానల వల్ల భారీ ఎత్తున నష్ట పోయామన్నారు. అంతే గాక అరకొరగా సాధించిన పెట్టుబడులకు సరైన గిట్టుబాటు ధరలు లేక తామంతా నష్ట పోయామని చెప్పారు. ఇలా రైతుల గోడను విన్న కేంద్రబృందం ఆలకించి రైతులు నష్ట పోయిన పరిస్థితులను తామ కేంద్రంకు నివేదిక అందించి తప్పని సరిగా పరిహారం అందుతుం దని హామిచ్చారు. వీరి వెంట కోడుమూరు హర్టికల్చర్ అధికారి మదన్,వీఆర్వోలు పాల్గొన్నారు.

## సోలార్ సూర్యఘర్‌తో పెరుగుతున్న ఆదాయం..



**కర్నూలు అర్బన్, నవంబర్ 18, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం పై ప్రజల్లో అవగాహన పెరుగుతోందని, సోలార్ విద్యుత్ ఏర్పాటు పై జిల్లా స్థాయిలో ఆసక్తి గణనీయంగా పెరిగిందని ఏజెన్సీ నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలతో పాటు బ్యాంకులు అందిస్తున్న రుణ సదుపాయాలు వినియోగదారులను సోలార్ వైపు ఆకర్షిస్తున్నాయి. భారతదేశంలో అగ్రగామి సోలార్ రూఫ్‌టాప్ సంస్థగా పేరుగాంచిన టాటా పవర్ సోలార్ రూఫ్‌టాప్, వినియోగదారులకు అందుబాటులో ఉండే ఈఎంఐ సదుపాయాలను అందిస్తోంది. ఈ సేవలు కర్నూలు జిల్లాలో సంస్థ ఛానెల్ పార్టనర్‌గా ఉన్న కీర్తి సోలార్ పవర్ ఏజెన్సీస్ ద్వారా అందించబడుతున్నాయి. ఛానెల్ పార్టనర్ ప్రతినిధి సురం జనార్ధన రెడ్డి మాట్లాడుతూ, సోలార్ ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ హిత శక్తి వినియోగం పెరుగుతుందనడంతో ప్రజల్లో పెద్దఎత్తున ఆసక్తి పెరుగుతోందని తెలిపారు. టాటా పవర్ సొల్యూషన్ల ద్వారా తక్కువ వడ్డీ రుణాలు, ప్రభుత్వ సబ్సిడీలతో వినియోగదారులు గణనీయమైన లాభాలు పొందుతున్నారని అన్నారు. సబ్సిడీల వివరాలు ఇలా ఉన్నాయి: .. 1 కిలోవాట్ రూఫ్‌టాప్ సిస్టమ్ – రూ.30,000 సబ్సిడీ .. 2 కిలోవాట్ సిస్టమ్ – రూ.60,000 సబ్సిడీ.. 3 కిలోవాట్ పై సిస్టమ్స్ – రూ.78,000 సబ్సిడీ సంస్థ ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఏపీజిబి బ్యాంకులతో భాగస్వామ్యంగా రుణ సదుపాయాలను అందిస్తోంది. సోలార్ పవర్ గడులు, వాటర్ హీటర్లు, వ్యవసాయ పంపులు, ఆఫ్‌గ్రిడ్, ఆన్‌గ్రిడ్, హైబ్రిడ్ సిస్టమ్స్, సోలార్ బ్యాటరీలు, లైట్లు వంటి పరికరాలు కూడా విస్తృతంగా అందుబాటులో ఉన్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా ఉద్యోగులు, కార్మికులు, సాధారణ వినియోగదారులు సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేసుకొని దీర్ఘకాలిక లాభాలను పొందేందుకు ముందుకు రావాలని సంస్థ సూచించింది.

## నాగన్న మృతి తీరని లోటు



**కర్నూలు, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి :** ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు నాగన్న (వయసు 86)మృతి సంఘానికి తీరని లోటు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న కర్నూలు జిల్లా కురువ సంఘం అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు ప్రదానకార్యదర్శి ఎం.కె.రంగస్వామి గౌరవ సలహాదారులు టీ. పాలసుంకన్న,ఉపాధ్యక్షులు కె ధనుంజయ, కె.టీ. ఉరుకుందు, బి.వెంకటేశ్వర్లు,కె.సి.నాగన్న, నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు మాట్లాడుతూ నాగన్న గారు సంఘం నకు మరియు వివాహపరిచయ వేదిక కన్వీనర్ గా విశేష సేవలు చేసారని చెప్పారు.కర్నూలు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి దేవేంద్ర, కురువ సంఘం నాయకులు నగర అధ్యక్షులు, కార్యదర్శి తవుడు శ్రీనివాసులు, బి. రామకృష్ణ, కె.రామచంద్రుడు, బి.సి.తిరుపాల్, వెంకటేశ్వర్లు, దివాకర్, పెద్దపాడు పుల్లన్న పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు



**ఆదోనిలీగల్, నవంబరు 18, ప్రభాతవార్త;** గ్రంథాలయ 58వ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం గ్రంథాలయాధికారిణి ఆశాజ్యోతి ఆధ్వర్యంలో మున్సిపల్ హైస్కూల్ నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్, అమరావతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఇందులో వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు, క్రీడా పోటీలు చేపట్టారు. ఇందులో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 20వ తేదీన గ్రంథాలయ వారోత్సవాల ముంగింపు రోజున బహుమతులను అందజేస్తామని గ్రంథాలయ అధికారిణి ఆశాజ్యోతి తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాఉలు సురేష్, కీర, అమరావతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సుబ్బారెడ్డి, విజయ్‌మోహన్, నరసింహులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంటల సాగులో సలహాలు పాటించాలి



**హాలహర్వి, నవంబరు18, ప్రభాతవార్త;** పంటల సాగులో రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని ఏఓ జిలానీబాషా అన్నారు. మంగళవారం మండలంలోని విరుపాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. సేంద్రీయ ఎరువులతో చీడ, పీడ తెగుళ్ల నివారించవచ్చున్నారు. అలాగే సాగుచేసిన పంటలను రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవలన్నారు. పంటల నమోదు చేసుకున్న రైతులకే పంటల బీమా తదితర సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. మిరపలో వైరస్ తెగులు రాకుండా వైరస్ కలుగజేసే తామర పురుగుల నివారణకై ఎకరాకు 10 చొప్పున నీలం రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు. వేరుశనగ పురుగు నివారణ కోసం వేపనూనె పిచికారి చేయాలన్నారు. తిక్క ఆకు మచ్చ తెగులు నివారణ కోసం ప్రొపికొనజోల్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు వెంకటలక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.

## ఆదోనిలో పుట్టి పెరిగిన ఎవరు.. జిల్లాకు వ్యతిరేకం కాదు..!

**ఆదోని, నవంబర్ 18, ప్రభాతవార్త :**



ఆదోని పట్టణంలో పుట్టి పెరిగిన ప్రతి ఒక్క వ్యక్తి ఎవరు కూడా ఆదోనిని జిల్లా చేసేందుకు ఎవరు కూడా వ్యతిరేకం కాదని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నారు. మంగళవారం ఆదోని జిల్లా మరియు పెద్ద హరివనం మండలం చేయాలని రిలే నిరాహార దీక్షలు చేస్తున్న శిబిరానికి వెళ్లి సంఘీభావం తెలిపిన ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్నగారు పలువురు టిడిపి నాయకులు.. ఆదోనిలో పుట్టి పెరిగిన వాళ్లు ఎవరూ ఆదోని జిల్లాకు వ్యతిరేకంగా లేరని.. నాయకులు గ్రహించాలని నా వంతుగా ముఖ్య నాయకులతో మాట్లాడుతున్నానని ఆదోని మండలాన్ని రెండు మండలాలుగా చేస్తున్నామని ప్రభుత్వం నుండి సంకేతాలు ఉన్నాయని కచ్చితంగా మూడు మండలాలు చేయాలని విన్నవించడం జరిగిందని నా వంతుగా కృషి చేసి మూడు మండలా చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఆదోని జిల్లా కావాలంటే మన ఆదోని వారు ఒక్కటే అడిగితే సరిపోదని ఐదు నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు మాజా మాజీ ప్రజాప్రతినిధులు ప్రజలు మమేకమై పెద్ద సభ ఏర్పాటు చేసి ఆదోని జిల్లా చేయాలని మన అభిప్రాయం తెలియజేయాలని తెలిపారు.. అలా చేస్తే తప్ప ప్రభుత్వం దృష్టికి వెళ్లే పరిస్థితి లేదని ఐదు నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులతోనే మాజీ ఎమ్మెల్యే లతో నావంతుగా మాట్లాడి నేను కృషి చేస్తానని రాజకీయ పార్టీల కతీతంగా సభ ఏర్పాటు చేసి ఆదోని జిల్లా చేసుకోవడానికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని తెలిపారు.

## తపాలా భీమా.. కుటుంబానికి ధీమా

**మహానంది, నవంబరు 18, ప్రభాతవార్త:**



తపాల భీమా కుటుంబానికి ధీమా అని నంద్యాల పోస్టల్ శాఖ ఎస్.పి.అప్పలస్వామి తెలిపారు. మంగళవారం మహానంది మండల పరిధిలోని గాజులపల్లి సబ్ పోస్టాఫీసు పరిధిలో పోస్టల్ భీమా పొంది మృతి చెందిన కుటుంబానికి భీమా సొమ్మును చెక్కు ద్వారా అందజేశారు. గాజులపల్లి గ్రామానికి చెందిన మూల వెంగల్‌రెడ్డి అనే వ్యక్తి పోస్టల్‌శాఖ ప్రవేశపెట్టిన లైఫ్ ఇన్సురెన్సును పొందారు. అనారోగ్యంతో ఇటీవలే మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య లక్ష్మీదేవి నామినీ కావడంతో రూ.6,35,254లు చెక్కును అందజేశారు. ప్రతిఒక్కరు పోస్టల్‌శాఖ ప్రవేశపెడుతున్న పథకాలు ఉపయోగించుకోవాలని ఎస్ పి కోరారు. ఇన్సురెన్సు అనేది కుటుంబానికి అసరాగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ పి ఎం శ్రీనివాసులు, ఎంవో నరసింహా, బిపిఎంలు, పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి



**రుద్రవరం, నవంబరు 18, ప్రభాతవార్త:** మత్తు పదార్థాలకు విద్యార్థిని విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్ఐ మహమ్మద్ రఫీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నశాముక్త్ భారత అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తుపదార్థాలైన గాంజ, డ్రగ్స్, మద్యం, స్మోకింగ్‌లకు పోయి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువులో మెరుగైన ఉత్తీర్ణత సాధించి సమాజంలో క్రమశిక్షణతో నడుచుకుంటూ అటు తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయ బృందం పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## స్వయం ఉపాధి కొరకు శిక్షణ

**కర్నూలు విద్య, నవంబరు 18, ప్రభాతవార్త:** కెనరా బ్యాంకు స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ద్వారా కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని గ్రామీణ ప్రాంత మహిళలకు (వయస్సు 18-45 సంవత్సరాల) టైలరింగ్, మగ్గం, ఎంబ్రాయిడరీ కోర్సుల్లో ఉచిత శిక్షణలు అందిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ కె పుష్పక్ తెలిపారు. అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు ఉచిత భోజన వసతి సదుపాయాలు, మరియు యూనిఫాం, టూల్ కిట్స్ అందించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు విద్యార్హత జిరాక్స్ కాపీలతో పాటు రేషన్‌కార్డు, అధార్‌కార్డు జిరాక్స్ కాపీలతో సంస్థ యందు సంప్రదించాలన్నారు. వివరాలకు 08518-273710, 9000710508, 6304491236 సంప్రదించాలన్నారు.

## మైపర్‌లో 64వ ఫార్మసీ వీక్ వేడుకల సందర్భంగా..



**కర్నూలు విద్య, నవంబరు 18, ప్రభాతవార్త:** 64వ ఫార్మసీ వీక్ వేడుకల సందర్భంగా జోహరాపురం సందర్శించి సమగ్ర టీకా అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈసంవత్సరపు థీమ్-ఫార్మాసిస్టులు టీకాల పరిరక్ష కులు మేరకు విద్యార్థులు అధ్యాపకులు గ్రామస్థులతో పలు అంశాలపై చర్చలు, అవగాహన సమావే శాలు నిర్వహించారు. చిన్నారులు మరియు పెద్దలకు టీకాల ప్రాముఖ్యత, టీకాల ద్వారా నివారించగల వ్యాధుల నియంత్రణ, అపోహలు, మరియు తప్పుడు విశ్వాసాల నివారణ సురక్షితమైన సమర్థ వంతమైన టీకాల పరిరక్షణలో ఫార్మాసిస్టుల పాత్ర అనేఅంశాలపై అవగాహన కల్పించారు.వారు మాట్లాడుతూ సమాజానికి సేవచేసి అవగాహన కల్పించే వృత్తిలో భాగమవ్వడం మా గర్వకారణమన్నారు.

## కొలిమిగుండ్లలో అవివాహితుడు మృతి



**కొలిమిగుండ్ల, నవంబరు 18, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కొలిమిగుండ్ల గ్రామ నివాసి దాసరి సీతారామయ్య (62)అనే అవివాహితుడు రెండు సంవత్సరాల నుండి తీవ్రమైన అనారోగ్యసమస్యలతో బాధపడుతూ తనవల్ల కుటుంబంలో ఇబ్బందులు పడుతున్నారని మనస్థాపంతో ఇంటిలోని కిటికి ఇనుపకడ్డికి నైలాన్‌తాడుతో ఉరివేసుకొని చనిపోయినట్లు మృతుడి తమ్ముడు దాసరి రామలింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల సిఐ రమేష్ బాబు తెలిపారు.

## ఘనంగా సహకార సంఘం వారోత్సవ వేడుకలు



**పాములపాడు, నవంబరు 18, ప్రభాతవార్త:** వేంపెంట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం 72వ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సహకార సంఘం జెండాను సొసైటి చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి అవిష్కరించారు. సహకార సంఘం వారోత్సవాల సందర్భంగా జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. పరపతి సంఘం సూపర్‌వైజర్ సాయికుమార్, చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ వేంపెంట సహకారం సంఘం నుండి రైతులకు ఎన్నోసేవలు అందాయాన్నారు. క్రాప్ లోన్లు, వ్యవసాయ యంత్రాలను ఇవ్వడం జరిగిందని రైతులు సొసైటి సేవలు వినియోగించుకొని మరింత అభివృద్ధి చెందాలని వారు కోరారు. గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ, ఇంచార్జ్ సీఈవో శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పదివేలు జరిమాన ఏడు రోజులు జైలు

**గోనెగండ్ల, నవంబరు 18, ప్రభాతవార్త :**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కోర్టు కొరడా ఝులిపిస్తుంది.సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో గొల్ల మురళి,షేక్ అన్వర్‌లు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరకడంతో వారిని పోలీసులు అరెస్టు చేశారు.వారిని మంగళవారం పత్తికొండ కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమాన,ఏడు రోజులు జైలు శిక్ష విధించినట్లు గోనెగండ్ల పోలీసులు తెలిపారు.

## రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యం

: ఏపీ రైతు సమ్మేళనంలో నేతల పిలుపు



**ఆదోని, నవంబర్ 18 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పత్తి రైతుల సమ్మేళనం ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి. రామచంద్రయ్య అధ్యక్షతన స్థానిక రోషన్ గార్డెన్ హాల్‌లో మంగళవారం జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి వందలాది మంది రైతులు హాజరైన ఈ సమ్మేళనంలో వ్యవసాయ రంగాన్ని రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలంటూ నేతలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు రాజన్ క్షీరసాగర్, రావుల వెంకయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఈశ్వరయ్య, కె.వి.వి.ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రైతులతో నేరుగా మాట్లాడిన వారు ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం, మద్దతు ధరల సమస్య, పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలు, నీటి కొరత తదితర అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. నేతలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన, భారీ నిరసనలతో వెనక్కి తీసుకున్న వ్యవసాయ చట్టాలను తీవ్రంగా తప్పుపట్టారు. రైతుల ప్రయోజనాలను పరిగణించకుండా, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం ఆ చట్టాలు రూపొందించబడ్డాయని వారు పేర్కొన్నారు. ఈ సమ్మేళనం రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలకు నాంది అవుతుంది," ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులు నుండి సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామాంజనేయులు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కాటమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య గారు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం గారు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రయ్య గారు పంపన గౌడ్ గారు కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జములయ్య,రామలింగరావు, అప్పలనాయుడు, సోమారెడ్డి, గంగాభవాని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి టీ వీరేష్, కల్లుబావిరాజు సిపిఐ సిపిఐమండల కార్యదర్శి .కుమార్ స్వామి విజయ్ పులి రాజు కే.లింగప్ప పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికెళ్లొద్దు..

**గడివేముల, నవంబరు18, ప్రభాతవార్త;**

విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని, బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని ఎస్ఐ నాగార్జునరెడ్డి సూచించారు. ఈ మేరకు మంగళవారం గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో మాదకద్రవ్యాలు దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఐ పాల్గొన్నారు. పాఠశాల ఏఓ శ్రీ ఎంబీఎన్ రాఘవేంద్రరావు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల బారిన పడితే విద్యార్థుల జీవితాలను మత్తులో ముంచేస్తుందన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను విద్యార్థులు తెలుసుకుని మరికొంతమందికి వీటి గురించి తెలియజేయాలన్నారు. ఎవరూ మాదక ద్రవ్యాల బారిన పడకుండా చూడాలని సూచించారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలి

– శాస్త్రవేత్తలు సుజాతమ్మ, సతీష్

**మంత్రాలయం, నవంబరు18, ప్రభాతవార్త;**




రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని శాస్త్రవేత్తలు సుజాతమ్మ, సతీష్, ఏఓ జీరాగణేష్ పేర్కొన్నారు. మంగళారం మండలంలోని చెట్నహళ్లి గ్రామ రైతు భరోసా కేంద్రంలో భూమాత రక్షణ కమిటీ గ్రామస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ తిరుమలరెడ్డి, వీఏఏ విజయ్, గ్రామ సర్పంచ్, గ్రామ రైతులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా శాస్త్రవేత్తలు, ఏఓ మాట్లాడుతూ పత్తి పంట రైతులు రైతుసేవా కేంద్రాల్లో సీఎం యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని కపాస్ కాటన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవలని సూచించారు. ఇందులో భాగంగా పత్తి కొనుగోలుకు రైతులు 60 శాతం అమ్ముకునేవారని, ఇప్పుడు వంద శాతం పత్తిని అమ్ముకోవచ్చన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాంగా పత్తి, వరి పంటలను పరిశీలించారు. రబీ సీజన్‌లో భాగంగా పత్తి యొక్క రైతు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులనే వాడాలని సూచించారు. రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైకుంఠం శ్రీరాములు సేవలు.. చిరస్థాయిగా మిగిలాయి

**(మొదటి పేజీ తరువాయి ) :**

వైకుంఠం అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున చిప్పగిరికి తరలివచ్చి వైకుంఠం సమాధుల వద్ద టీడీపీ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించి ఘన నివాళులు నేతలుకు అర్పించారు. దీంతో 18 సంవత్సరాల నుండి వినబడని పలచనపడ్డ వైకుంఠం అనే శబ్దం చిప్పగిరి మండలంలో మారుమ్రోగి, 18 సంవత్సరాల నుండి ఉన్న ఉత్సాహం ఒక్కసారిగా కేరింతలు కొడుతూ ఉరుకులు పడుతుందని మండల ప్రజలు పేర్కొంటున్నారు.టిడిపి ఇన్చార్జ్ దంపతులు వైకుంఠం జ్యోతి శివప్రసాదుల ఆధ్వర్యంలో సమాధుల దగ్గర నుండి ర్యాలీగా బస్టాండ్ నాలుగు రోడ్ల కూడలి వరకు వచ్చి అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం చిప్పగిరి గ్రామప్రవేదలకుండా ర్యాలీతో వెళ్లి శ్రీ భోగి లింగేశ్వర స్వామి దేవాలయం ముందు ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన మొట్టమొదటిసారిగా వైకుంఠం జ్యోతి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు అంగరంగ వైభవంగా తరలివచ్చి చిప్పగిరి లో ఉత్సాహం జై వైకుంఠం జై జై వైకుంఠం, జై చంద్రబాబు నాయుడు జై జై చంద్రబాబు నాయుడు, జై నారా లోకేష్ జై జై నారా లోకేష్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి శివప్రసాదులు వేరువేరుగా మాట్లాడుతూ చిప్పగిరి మండలం చిప్పగిరి గ్రామం తన సొంత పుట్టిన స్వగ్రామం అని, ఇక్కడ సమావేశం 18 సంవత్సరాల తర్వాత తిరిగి ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఆలూరు తెలుగుదేశం పార్టీలో క్రీస్తుశేషులు వైకుంఠం శ్రీరాములు చేసిన సేవలను గుర్తు చేశారు. వైకుంఠం అంటే ఆలూరు ఆలూరు అంటే వైకుంఠం అని మరోసారి రుజువు చేస్తామన్నారు. రాష్ట్ర



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వంలో ఆలూరును అభివృద్ధి బాటలో నడిపిస్తూ తెలుగుదేశం పార్టీని గ్రామ గ్రామాన వీధి వీధిన అభివృద్ధి చేసి ప్రజలకు చూపిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. అప్పట్లో వైకుంఠమయంలో తెలుగుదేశం పార్టీ ఆలూరు నియోజకవర్గంలో అధిక స్థానాలను కైవసం చేసుకుని వైకుంఠం సత్తా ఏమిటో జిల్లాలోనూ రాష్ట్రంలోనూ చూపించగలిగాడు అన్నారు. పరిస్థితుల ప్రభావం వల్ల ప్రజలకు కొన్ని సందర్భాల్లో ఏమి చేయలేకపోయినా ఇప్పుడు మాత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలూరు లో తెలుగుదేశం పార్టీ బలంగా ఉండి ఓడిపోవడానికి గల కారణాలు ఏమిటని తెలుసుకుని ఎవరైతే ఆలూరులో ఎదగగలరని నిర్ణయించుకొని వైకుంఠం కుటుంబానికి ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించాడు అన్నారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనే గ్రామాల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించి తండ్రి బాటలో తనయుడు అన్న చందంగా మాటను నిలబెట్టుకుంటానని పార్టీ కోసం పార్టీ కార్యకర్తల కోసం రాత్రింబగళ్లు కృషి చేస్తానని పేర్కొన్నారు. వైకుంఠం కుటుంబం నుండి ఎంతోమంది నాయకులు సర్పంచుల గాను ఎంపీటీసీలు గాను ఎంపీపీలుగాను, జడ్పిటిసి లగాను, ఎమ్మెల్యేల గాను, రాష్ట్ర మంత్రులుగాను, పదవులు చేపట్టారని వైకుంఠం బలపరిచి గెలిపించిన వ్యక్తులే వారందరినీ పేర్కొన్నారు. శ్రీరాములు ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పటి నుండి పార్టీలో క్రియాశీలకంగా ఆలూరు ముఖ్య బాధ్యతలను తీసుకొని పార్టీ కోసం పని చేశాడు అన్నారు. మొదటగా సమితి ప్రెసిడెంట్ గానూ ఎన్నికై ప్రజలకు రెండవ సేవలు చేశాడు అన్నారు. క్రమేనా జిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ గా తొమ్మిది సంవత్సరాల పాటు సేవలు చేసి ఎంతోమంది ప్రజలకు సేవలందించాడన్నారు. తమకు ముఖ్యమంత్రి అవకాశం కల్పించాడని ఆలూరులో 2029 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుండి అధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కానుకగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ తాలూకా నాయకులు,డాక్టర్ వైకుంఠం సాయి దినేష్,ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ బిల్లేకంటి వెంకటేష్, ఆలూరు డిసి ప్రెసిడెంట్ నగరడోన కిష్టప్ప, దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి చైర్మన్ వీరనాగప్ప,రామదుర్గం తిమ్మయ్య, మండల కన్వీనర్ షేక్షావల్లి, కొందనగుర్తి పురుషోత్తం, టిడిపి సీనియర్ నాయకులు కొండ రామాంజనేయులు, కటారి కొండ సీనప్ప, పారిశ్రామికవేత రహిమాన్,దేగల హాల్ సర్పంచ్ నీలకంఠ,సన్నప్ప, నాగరాజు, శివ, బెల్డోన సీనప్ప, బంటనహాలు సురేష్, బెల్లంకొండ రామచంద్ర,,నంచర్ల తిమ్మప్ప, రవి, ఉసిని తిమ్మప్ప, దౌల్తాపురం రామాంజనేయులు, ఏరూరు ధనుంజయ, కోనంకి మహేష్, గుమ్మనూరు కొలిమి శ్రీనివాసులు, గుమ్మనూరు అంపయ్య, బెల్డోన గోవిందు, తిమ్మాపురం శేఖర్, నగర దోన పులికొండ, రామదుర్గం మాధవులు, చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు, డీలర్ రామయ్య, వేపమాను జగన్నాథ్, పోతురాజుల రాముడు, బండారు మారుతి, మసాలా జగన్, చెన్నంగి అనుమప్ప,వైకుంఠం బ్రదర్స్, కొండ బ్రదర్స్, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు చిప్పగిరి ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

**: పరిశ్రమలు ఏర్పాటుతో జిల్లా అభివృద్ధి చెందుతుంది జిల్లా కలెక్టర్**

**నంద్యాల, నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** సింగిల్ డెస్క్ విధానం ద్వారా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి వారి ద్వారా అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం పట్టణంలోని డ్వామా కార్యాలయంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ మొత్తం 686 దరఖాస్తులు అందగా సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 652 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశారని 32 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులు అన్నింటి పైన నిర్దిష్ట గడువులోపున తగిన పరిష్కారం అందించాలని పర్యావరణ పరిరక్షణ ఫ్యాక్టరీస్ శాఖల అధికారులను ఆదేశించారు. చిన్నా మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ పావలా వడ్డీ విద్యుత్తు సేల్ టాక్స్ తదితర రాయితీల కింద జిల్లాలో ఉత్పాదన సేవా రంగాల్లోని 4, యూనిట్లకు మొత్తం 11.14 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదం తెలియజేసింది. పరిశ్రమల ఏర్పాటుతో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో సభ్యులందరికీ నూతనంగా ప్రవేశపెట్టిన పారిశ్రామిక విధానాల ఆచరణ కొరకు విడుదల చేసిన విధివిధానాలను వివరించి నూతన పరిశ్రమల స్థాపనకు వారు సహకరించవలసిందిగా జనరల్ మేనేజర్ వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎస్ మహబూబ్ బాషా, ఎల్డిఎం రవీందర్ కుమార్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ ఈ కిషోర్ రెడ్డి, డిపిఓ లలిత భాయ్, రవాణా శాఖ అధికారి వివిధ శాఖల జిల్లా అధికారులు పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# యాంటీ మైక్రోబియల్స్ అధిక వాడకం హానికరం



**కర్నూల్ హాస్పిటల్ నవంబర్ 18 ప్రభాతవార్త :** యాంటీ మైక్రోబియల్స్‌ను అవసరానికి మించి వాడితే మానవ ఆరోగ్యం, జంతువుల ఆరోగ్యం, పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ తెలిపారు. మైక్రోబయాలజీ విభాగం నిర్వహిస్తున్న యాంటీ మైక్రోబియల్ ప్రతిఘటన అవగాహనా వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. అతి మోతాదులో ఈ మందులు వాడితే వ్యాధి కారకాలు మందులకు స్పందించకపోవడం వల్ల అంటువ్యాధుల చికిత్స కష్టతరమవుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రజలు వైద్యుల సూచన మేరకే మందులు వాడాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు విచ్చలవిడిగా మందుల వినియోగం అనారోగ్యానికి దారితీస్తుందని తెలిపారు. వైద్య కళాశాల ఉప ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రేణుకాదేవి వారంతం పాటు అవగాహన కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, పీజీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దొంగతనం నిందితుడు అరెస్ట్..



**సిబెళగల్ నవంబర్ 18 ప్రభాతవార్త :** సిబెళగల్ మండల పరిధిలోని తిమ్మం దొడ్డి గ్రామంలో సెప్టెంబర్ 25వ తేదీన జరిగిన దొంగతనం నిందితుడు గర్ని వెంకటేశును సోమవారం అరెస్టు చేశారు గతంలో తిమ్మం దొడ్డి గ్రామానికి చెందిన తెలుగు చిన్నారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది ఈ దొంగతనం కేసును జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కోడుమూరు సిఐ తబ్రేజ్ ఎస్సై వేణుగోపాల్ గారి ఆధ్వర్యంలో ఎస్ఐ నాగన్న హెడ్ కానిస్టేబుల్ తిమ్మప్ప మల్లికార్జున భాస్కర్ సుదర్శన్ సత్యరాజు ప్రత్యేక బృందంగా ఏర్పడి పాత నేరస్తులను విచారణ చేయక సీసీ ఫుటేజ్ లను చూడడంతో తిమ్మంది గ్రామానికి చెందిన గిర్ని వెంకటేష్ 45 సి.బెళగల్ నుండి చింతమానుపల్లె గ్రామానికి వెళుతుండగా గుట్టాల నాగమ్మ గుడి దగ్గర నిందితుడిని అరెస్టు చేశారు నిందితుడు నుండి తొమ్మిది లక్షల 25 వేల రూపాయల విలువ చేసే 9 బంగారం మరియు 55 తులాల వెండి నగదు లక్ష రూపాయలను నిందితు నుండి స్వాధీనం చేసుకున్నారు అనంతరం డిఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సై వేణుగోపాల్ రాజు రిమాండ్కు పంపించినట్లు తెలిపారు

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన కోట్ల

**బేతంచెర్ల, నవంబరు 18, ప్రభాతవార్తః** మండల పరిధిలోని శంకరాపురం గ్రామంలో కొలువైన శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కార్తీక మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం పాలపండ్ల వృషభరాజముల బండలాగుడు పోటీలను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి తనయుడు కోట్ల రాఘవేంద్రారెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన పోటీలో వృషభరాజములు విజయం కోసం హోరాహోరిగా తలపడ్డాయి. ఇందులో మొదటి విజేతగా కోడుమూరు మండలం వెంకటగిరికి చెందిన వృషభరాజములు రూ.30 వేల నగదును గెలుచుకున్నాయి. ద్వితీయ, తృతీయ, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచిన వృషభరాజములకు వరుసగా రూ.25 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేల రూపాయలను నిర్వాహకులు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ యల్ల నాగయ్య, ఇతర నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# డిజిటల్ అరెస్ట్ అంటేనే మోసం..జాగ్రత్త ..!

**: సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**: కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** డిజిటల్ అరెస్ట్ అంటూ చట్టంలో ఎక్కడ లేదు.ఖిఖిపోలీసులు ఎప్పుడూ ఫోన్‌లో డబ్బులు అడగరు –డిజిటల్ అరెస్ట్ అన్నారంటే ఫోన్ కట్ చేయండి! డిజిటల్ అరెస్ట్? అనేది పోలీసులది కాదు సైబర్ మోసగాళ్ల డిజిటల్ అరెస్టు పేరుతో వచ్చే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.సైబర్ నేరగాళ్ళు చేసే మోసాలు అటువంటి వాటిని ఎవరు నమ్మవద్దు.. ఇటీవల డిజిటల్ అరెస్ట్ అనే పేరుతో సైబర్ మోసాలు ఎక్కువ అవుతున్నాయి... జాగ్రత్త... సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీకి అవకాశం గంటలోపే... అప్రమత్తతే కీలకం.తెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతా ల ఒ.టి.పి.లను ఎవ్వరికీ చెప్పవద్దు.డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్ళు పోలీసులమని , సీబీఐ అధికారులమని లేదా ఇతర ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ వీడియో కాల్స్ చేస్తూ మీ మీద కేసు నమోదైందని, గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కున్నారని, మీరు అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నారని, మీ పేరు మీద కోరియర్ వచ్చిందని అందులో డ్రగ్స్ ఉన్నాయని లేదా మీ సిమ్/బ్యాంక్ ఖాతా కు వాడబడిందని వచ్చే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగళవారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. పోలీసులు ఎప్పుడూ వీడియో, ఆడియో కాల్స్ చేయరన్న విషయం గ్రహించాలన్నారు. ఎవరికీ కూడా వీడియో కాల్ ద్వారా అరెస్టు గురించి సమాచారం చెప్పడం పోలీసుల పని కాదన్నారు. .అసలైన అధికారులు బ్యాంక్ ఖాతా / ఆధార్ / ఓటీపీ అడగరన్నారు. కేసులో సహాయం చేస్తామని, నమ్మించి, తాము సూచించిన బ్యాంకు ఖాతాకు భారీగా నగదు పంపాలని కోరుతారన్నారు. తమతో మాట్లాడిన వివరాలను ఎవ్వరికీ తెలపకుండా ఉండాలని తమ బ్యాంకు ఖాతాను రిజర్వు బ్యాంకు సహకారంతో పరిశీలించాల్సి ఉందని, వివరాలు సేకరించి, తమ యొక్క బ్యాంకు ఖాతాలలో ఉన్న డబ్బును కాజేస్తారన్నారు. ఉదాహరణ 1: కర్నూలు జిల్లా , ఆదోని పట్టణానికి చెందిన ఒక వ్యక్తి కి వీడియో కాల్ వచ్చింది. అతనికి కాల్ చేసిన ఒక వ్యక్తి తాను సీబీఐ అధికారిగా పరిచయం చేసుకొని మీ పేరు మీద డ్రగ్స్



కేసు నమోదైందని , భయభ్రాంతులకు గురిచేసి , కేసు పరిష్కారం కోసం వెంటనే వారి చెప్పిన బ్యాంకు ఖాతాలోకి రూ. 1 లక్ష 25 వేలు జమ చేయాలని తెలిపాడు.ఆమాటలు నమ్మి డబ్బులు పంపి మోసపోయాడు. సైబర్ నేరం జరిగిన గంటలోపే ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్ల దోచుకున్న సొమ్మునంతా తిరిగి రికవరీ చేసి ఇప్పించేందుకు పోలీసులకు అవకాశం ఉంటుందని, గంటలోపే అప్రమత్తతే కీలకమని దాన్ని గోల్డెన్ అవర్ అని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబు నాయకత్వంలో విశాఖ సీఐఐ సదస్సు సక్సస్

**నంద్యాల నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ వంటి కొత్తగా పుట్టి.. అభివృద్ధిలో ఒనమాలు దిద్దుతున్న రాష్ట్రానికి.. 613 ఒప్పందాలతో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం అంటే.. నిజంగా ఇది ఒక గేమ్ ఛేంజింగ్ మూమెంట్.. లోకేష్ బాబు యువగళంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇస్తే.. నేడు ఒక్క సీఐఐ సదస్సు ద్వారానే 16 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించగలడం నిజంగా అద్భుతం.. కేవలం చంద్ర బాబు, లోకేష్ బాబుల చిత్తశుద్ధి, అకుంఠిత దీక్ష, పట్టువదలని విక్రమార్కుల్లా నిరంతరాయంగా వారు చేసిన కృషి ఫలితమే సీఐఐ సూపర్ సక్సస్..
విశాఖ సీఐఐ సమ్మిట్ ప్రారంభం కాక ముందే 35 సంస్థలు రూ. 3.65 లక్షల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం..సంతోషంతో పాటు ఆశ్చర్యాన్ని కలిగించింది..ఈసదస్సు ఇంత పెద్ద ఎత్తున విజయవంతం కావడం, పక్క రాష్ట్రాలు అసూయ పడేలా పెట్టుబడులు రావడం వెనుక సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ కృషి దాగి ఉంది.. ఇవి కేవలం ఏదో గాలివాటనా వచ్చిన పెట్టుబడులు ఎంత మాత్రం కాదు.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతీ అడుగు, ప్రతీ సందర్భాన్ని రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా చంద్రబాబుగారి నాయకత్వంలో తామంతా పనిచేశాం..తొలిరోజు నుంచి ప్రతీరంగానికి సంబంధించి స్పష్టమైన పాలసీల రూపకల్పన, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా త్వరితగతిన అనుమతులు వంటి విధానపరమైన అంశాలపై దృష్టి సారించాం..
పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రిగా రాష్ట్రంలో రహదారులు, పోర్టులు, రైల్వే, ఎయిర్ పోర్టులు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ప్రత్యేకంగా దృష్టిసారించాను.. గత ఐదేళ్లలో ప్రతిపక్షం విధ్వంసకర విధానాలతో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏబీసీ వంటి ప్రధాన కంపెనీలు కూడా, చంద్రబాబు నాయకత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పద్ధతులకు ఆకర్షితులై తిరిగి వెనక్కి రావడం శుభ పరిణామం..
నేడు ఒప్పందాలు కుదుర్చుకున్న 600 కు పైగా కంపెనీలు రాబోయే మూడేళ్లలో గ్రౌండింగ్ అయ్యి, రాష్ట్రంలో ఉత్పాదకత ప్రారంభించడమే లక్ష్యంగా



మా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది..
నేడు మన పక్క రాష్ట్రాలతో పోటీ పడలన్నా, పెట్టుబడులు రాకతో పాటు, పారిశ్రామికాభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలన్నా.. అది మన విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యం..
కాబట్టి రాష్ట్ర సుస్థిరాభివృద్ధి కోసం తపించే.. కూటమి ప్రభుత్వం దీర్ఘకాలం పాటు అధికారంలో ఉండటం ద్వారా ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి బలమైన ముద్ర పడుతుందని ప్రజలంతా విశ్వసిస్తున్నారు..దేశ వ్యాప్తంగా ఎక్కడైనా ప్రజలు అరాచకాలకు వ్యతిరేకంగా అభివృద్ధి దిశగా పనిచేసే బలమైన నాయకత్వంతోనే ఉంటారనే విషయం మరోసారి బీహార్ ఎన్నికల ఫలితాలతోనూ రుజువైంది..

# కస్తూరిబా గాంధీ పాఠశాల.. అధికారులపై ఆగ్రహం

**ఆస్పరి నవంబరు 18, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన ఆస్పరి లో కస్తూరిబా గాంధీ ప్రిన్సిపల్ స్మైలీ,సిబ్బంది పై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం సాయంత్రం కలెక్టర్ కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి విద్య బోధనలు ఎలా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ విద్యార్థులను కొన్ని ప్రశ్నలు వేయడంతో సరిగా సమాధానం ఇవ్వలేక పోవడంతో టీచింగ్ లోపం ఉందని మండిపడ్డారు.వంట గది పరిశీలించి, రికార్డును తనిఖీ చేసి మెనూ ప్రకారం వంట చేస్తున్నారా అని వంట వాళ్లను అడిగారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని ఆదేశించారు. బిల్లింగ్ నాణ్యమైన మెటీరియల్ తో నిర్మాణం పనులు చేపట్టి క్యూరింగ్



చేయాలన్నారు. విద్యార్థులకు ప్లే గ్రౌండ్ లేకుంటే ఎలా అని ఆరా తీశారు. అనంతరం మండల కేంద్రమైన ఆస్పరిలోని సచివాలయం1 లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మండిపడ్డారు.సచివాలయం ఉద్యోగస్తుల అటెండెన్స్ రికార్డు తనిఖీ చేయగా సిబ్బంది ఉదయం 10 గంటలకు విధులకు హాజరు కావలసిన సిబ్బంది ఆలస్యంగా వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తనిఖీ లో జిల్లా విద్య శాఖ అధికారి శ్యాముల్ పాల్,ఎంపీడీవో గీత వాణి,తహసిల్దార్ రామేశ్వర్ రెడ్డి,ఎంఈఓ రాజేంద్ర ప్రసాద్,రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ భీమేష్ విఆర్వో దాదావలి, సర్పంచ్ మూలింటి రాధమ్మ,పంచాయతీ కార్యదర్శి విజయ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే

**కొత్తపల్లె, నవంబరు 18, ప్రభాతవార్తః** మండల అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కొత్తపల్లి ఎంపీడిఓ కార్యాలయంలో డిప్యూటి ఎంపీడిఓ సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా పదవి చేపట్టిన రోజు నుంచి మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధిలో గ్రామస్థాయి అధికారులు మొదలుకొని మండల స్థాయి అధికారులు సమిష్టి కృషితో ప్రజా ప్రతినిధులతో కలిసి అభివృద్ధికి బాటలు



వేద్దామన్నారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తే అలాంటివారిపై చర్యలుంటాయన్నారు. నియోజకవర్గంలో కొత్తపల్లి మండలం వెనకబడిన మండలం అని లేకుండా అభివృద్ధి మండలంగా అభివృది చేస్తానన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని తెలిసిందన్నారు. సమయానికి వచ్చి ప్రజల సమస్యలను తీర్చాలని ఆదేశించారు. సమయపాలన పాటించనివారిపై చర్యలుంటాయని హెచ్చరించారు. గ్రామస్థాయి అధికారి మొదలుకొని మండల స్థాయి అధికారి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో అర్హులకు అన్యాయం జరగకుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ అరుణ, నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, సర్పంచులు చంద్రశేఖర్ యాదవ్, లక్ష్మీదేవి, విజయ్‌కుమార్, వ్యవసాయ అధికారి అమిరున్నిసా బేగం, ఏపీఎం పుల్లయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మహమ్మద్ జుబేర్, పంచాయితీరాజ్ ఏఈ మద్దిలేటి పలుశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 13న అన్ని కోర్టు ప్రాంగణంలలో జాతీయ లోక్ అదాలత్



**కర్నూలు నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** ఉమ్మడి జిల్లాల పోలీస్ అధికారులతో స్థానిక జిల్లా కోర్టు లోని న్యాయ సేవ సదన్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో వచ్చే నెల డిసెంబర్ 13 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో కోర్టులలో పెండింగ్ ఉన్న రాజీ కాదగిన కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ను సెప్టెంబర్ 13 వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఎక్కువ క్రిమినల్ కేసులు పరిష్కరించేల ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించు కోవాలని కోరారు. పోక్సో కోర్టు అదనపు జిల్లా జడ్జి రాజేంద్ర బాబు మరియు మెజిస్ట్రేట్లు అనిల్ కుమార్, అపర్ణ, అనూష, పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య మరియు ఆర్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ కుమార్, కర్నూలు దిశ సీఐ రామా నాయుడు, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, కర్నూలు మరియు నంద్యాల జిల్లా సి ఐ లు, యస్ ఐ లు, పోలీసు అధికారులు, పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలను.. ప్రైవేట్ పరం చేయడం తగదు

**- ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**



**దేవనకొండ, నవంబరు18, ప్రభాతవార్త;** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకోవడం తగదని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని తెర్నేకల్, నల్లచెలిమల గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, బడుగు, బలహీనవర్గాల కోసం ఉచిత వైద్యసేవలు, ఉచిత వైద్య విద్య అందించాలనే మహోన్నత దృష్టితో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చారన్నారు. వాటిలో ఐదు కళాశాలలు ఇప్పటికే పూర్తి అయ్యి ప్రజలకు సేవలందిస్తుండగా, మిగిలిన 12 మెడికల్ కళాశాలలు పూర్తి దశకు చేరుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్రరెడ్డి, జిల్లా వైసీపీ పార్టీ కోశాధికారి మధుసూదన్‌రెడ్డి, జెడ్పీటీసీ కిట్టు, ఎంపీపీ బత్త లుముంబా, గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్, ఎంపీటీసీ నామాల శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యుయ జుబేర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు చాప వీరన్న, వైసీపీ నాయకులు హంపిరెడ్డి,మల్లికార్జున, కొత్తపేట బాబు, పల్లెదొడ్డి చంద్రన్న, మద్దిలేటి, పెనుమాడ రామాంజనేయులు, పులి నరేష్, కటికే కృష్ణ, బోయ అంజి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**- ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**



**ఆళ్లగడ్డ, నవంబరు 18, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణ శివారులో తరుచుగా చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సూచించారు. మంగళవారం ఆమె ఆళ్లగడ్డ శివారులోని అహోబిలం బైపాస్ రోడ్డు, దోస హౌస్, టీడ్కో గృహాల సముదాయాల దగ్గరకు వెళ్లి సర్వీసు రహదారులను పరిశీలించారు. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తు అవసరమైన మరమ్మత్తులు, సూచిక బోర్డులు సేఫ్టీ మెజర్ల ఏర్పాట్లను తక్షణమే అమలు చేయాలని అధికారులకు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ ప్రమోద్, పట్టణ సిఐ యుగంధర్, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటపాడు వ్యక్తి మృతి

**కొలిమిగుండ్ల, నవంబరు 18, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామస్థుడు నడిపి ఓబులేసు గత శనివారం మధ్యాహ్నం పేరుసోముల బస్టాండ్ సమీపంలో ఉన్న పెద్ద బ్రిడ్జివద్ద నడుచుకుంటూ కోటపాడు గ్రామానికి వస్తుండగా అటువైపు నుండి వస్తున్న క్రేయిన్ వాహనం తగిలి ప్రాణపాయస్థితిలో పడిపోయారు. చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ కోలుకోలేక మంగళవారం చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతికి కొలిమిగుండ్ల మండల టీడీపీ ప్రచార కార్యదర్శి ప్రగాఢసానుభూతి తెలిపారు.